




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 236 | బుధవారం. 26-11-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యూటీ పరిమితి పెంపు

**రూ. 20 లక్షల నుండి 25 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ**

**అమరావతి నవంబర్ 25** :(వార్తా ప్రభ ప్రతినిధి)భారత ప్రభుత్వపు కేంద్ర న్యాయశాఖ లేఖను అనుసరించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులకు గ్రాట్యూటీ పరిమితిని పెంచుతూ రాష్ట్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 1.1.2024 నుండి గ్రాట్యూటీ మొత్తాన్ని రూ.20 లక్షలు నుండి రూ.25 లక్షలుకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు.

# పూర్వోదయ నిధులతో సీమ అభివృద్ధికి ప్రణాళికలు

**● ఉద్యాన పంటల సాగు, మార్కెటింగ్ కోసం మౌలిక సదుపాయాల కల్పన ● రూ.40 వేల కోట్ల వ్యయంతో రాయలసీమ రైతుల అభివృద్ధికి కార్యాచరణ ● 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు లక్ష్యం ● పూర్వోదయ పథకంతో రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి, నవంబర్ 25** :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రపంచంలో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటల్లో 18 రకాల పంటలు రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లోనే పండుతాయని...దీన్ని అందిపుచ్చుకునేలా ఉద్యాన పంటలు సాగుచేసే రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పూర్వోదయ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్వోదయ స్కీంలో భాగంగా రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్ల ద్వారా రైతులకు జీవనోపాధి పెంచేలా కార్యాచరణ రూపొందించారు. పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రహదారులు, జలవనరుల ప్రాజెక్టులు, పంచాయతీ రోడ్లు లాంటి పనలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు రూ.40 వేల కోట్లతో ప్రణాళిక అమలు చేయనున్నారు. మొత్తం 5.98 లక్షల ఉద్యాన రైతులకు మరింత లబ్ది కలిగేలా ప్రణాళికపై సమీక్షించారు. అలాగే ప్రపంచ బ్యాంకు నిధులతో రాయలసీమ అభివృద్ధికి ఏయే అంశాల్లో దృష్టి సారించాలనే అంశంపై సీఎం చంద్రబాబు చర్చించారు. నీతి ఆయోగ్ సిఫార్సులతో ఉమ్మడి రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలోని 9 జిల్లాల్లోని హార్టికల్చర్, రహదారులు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దటం లక్ష్యంగా పెట్టుకోవాలి. సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. రాయలసీమలో మొత్తంగా 65 రకాల ఉద్యాన పంటలు పండుతుంటే... డిమాండ్ డ్రివెన్ హార్టికల్చర్ 18 రకాల పంటలకు మంచి డిమాండ్ ఉంది. ఈ రకాల పంటలను పండించేలా ఉద్యాన రైతులను ప్రోత్సహించాలి. అప్పుడు సీమలో ఉద్యాన పంటల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడం సులువుగా ఉంటుంది. దీనికోసం రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. రెగ్యులర్ క్రాప్స్ కంటే... భవిష్యత్తులో ప్రజల అలవాట్లకు అనుగుణంగా పంటలు పండించాల్సి ఉంటుంది. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో ఉత్పత్తి, టేబుల్ వెరైటీలను పండించి ఆ పంటలకు విలువ జోడించాలి. అప్పుడే రైతులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. మైక్రో ఇరిగేషన్ ద్వారా ఈ ఉద్యాన పంటలకు నీటిని అందించాలి. హార్టికల్చర్ జోన్లుగా తీర్చిదిద్ది ప్రోత్సాహకాలు కల్పించాలి. ఆర్గానిక్ సేద్యం ద్వారా ఉద్యాన పంటలు పండించాలి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఉద్యాన పంటలు పండిస్తే అది రైతులకు మేలు కలుగుతుంది. ఆక్వా రంగం తరహాలోనే ఉద్యాన రంగం కూడా భవిష్యత్తులో అగ్రస్థానానికి చేరుతుంది. ఈ 9 జిల్లాల పరిధిలో ప్రస్తుతమున్న 10 రకాల ఉద్యాన పంటలతో పాటు...డిమాండ్ ఉన్న మరో 8 పంటలను కూడా పండించేలా చర్యలు తీసుకోండి" అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**అంతర్జాతీయ మార్కెట్‌కు సీమ ఉత్పత్తులు**

'50 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల ద్వారా పెద్ద ఎత్తున రైతులకు ప్రయోజనం కలుగుతుంది. 18 ముఖ్యమైన పంటలను లక్ష్యంగా చేసుకుని వాటికి మంచి సాగు సదుపాయాలు కల్పించటం, రవాణా, లాజిస్టిక్స్, మార్కెటింగ్, కోల్డ్ చైన్‌లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. దుబాయ్ లాంటి ప్రాంతాలకు ఎయిర్ కార్గో ద్వారా రవాణా చేయగలగాలి. దుబాయ్ నుంచి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు పండ్లను రవాణా చేసే అవకాశం ఉంటుంది. స్పెషల్ కార్గోగా ఈ పండ్లను అంతర్జాతీయ మార్కెట్లకు తరలిస్తే రైతులు, ఈ ప్రాంత భవిష్యత్ మారిపోతుంది. రాయలసీమ ప్రాంతంలో ఇంకా కవర్ కానీ గ్యాప్స్‌ను గుర్తించి అక్కడకూ నీటి సరఫరా కోసం ఎంత వ్యయం అవుతుందో అంచనా వేయండి. రాయలసీమకు మంచి రహదారులు వచ్చాయి. మారుమూల ప్రాంతాలను కలుపుతూ మరికొన్ని రహదారులు రావాల్సి ఉంది. తద్వారా మార్కెటింగ్ మెరుగుపడుతుంది. ఉద్యాన పంటల సాగు మొదలుకుని మార్కెటింగ్ వరకు వివిధ ప్రాజెక్టులను చేపడుతున్నాం. ఈ మేరకు మొత్తంగా రూ.14,800 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఖర్చు పెట్టబోతున్నాం. ఇందులో సబ్సిడీ రూపంలో రూ.9,000 కోట్లు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఈ విషయం రైతులకు అర్థమయ్యేలా చెప్పాలి. అరటి, చినీ, బొప్పాయి, దానిమ్మ, మామిడి, ఉల్లి, టమోటా, మిరప, నిమ్మ లాంటి వివిధ ఉద్యాన పంటలపై ఫోకస్ పెట్టాలి"అని సీఎం వివరించారు. ఈ సమీక్షలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల భూగర్భ జలాలు రాయలసీమలో మెరుగ్గా ఉన్నాయనే ప్రస్తావన వచ్చింది. హంద్రీ-నీవా సహా వివిధ ప్రాజెక్టుల ద్వారా నీటిని సరఫరా చేస్తుండడం వల్ల సీమలో ఉద్యాన సాగు గతంతో పోల్చుకుంటే సులభతరం అయిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అభిప్రాయపడ్డారు. పంటలు చక్కగా పండడం వల్ల ఓవైపు రైతులకు ఆదాయం రావడంతోపాటు... భూముల రేట్లు పెరిగాయని దానికి తమ ప్రాంతమైన ఉమ్మడి అనంతపుర జిల్లానే ప్రత్యక్ష ఉదాహరణ అని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక, వ్యవసాయ, హార్టీకల్చర్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వచ్చే నాలుగేళ్లలో 12.59 లక్షల గృహాలను పూర్తి చేస్తాం

**● ఐదేళ్లలో 15.59 లక్షల గృహ నిర్మాణాల లక్ష్యానికి గాను ఇప్పటికే 3.00 లక్షలను పూర్తి చేశాం ● పిఎంఏవై-1.0 క్రింద నిర్మాణాలు ప్రారంభించని 3.03 లక్షల గృహాలను కూడా పూర్తి చేస్తాం ● రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలు అందరికీ 2029 కల్లా శాశ్వత గృహ వసతి కల్పిస్తాం ● పిఎంఏవై-2.0 పథక గడువు ఈ నెలాఖరుతో ముగియనున్నది, అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి ● రాష్ట్ర గృహ నిర్మాణ , సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**



**అమరావతి, నవంబర్ 25** :(వార్తా ప్రభ ప్రతినిధి) రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలు అందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ %ఢ% సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఐదేళ్లలో 15.59 లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఉందని, ఇందులో ఇప్పటికే 3.00 లక్షల గృహాలను పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 12.59 లక్షల గృహాలను వచ్చే నాలుగేళ్లలో పూర్తి చేయడం జరుగుతుంది మంత్రి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఇప్పటికే పూర్తి చేసిన 3.00 లక్షల గృహాలతో పాటు వచ్చే ఉగాదికి 5.00 లక్షల గృహాలను, జూన్ కల్లా మరో 87 వేల గృహాలను పూర్తి చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పిఎంఏవై-1.00 పథకం అమలు గడువును కేంద్రం మరో ఏడాది పాటు పొడిగించిన నేపథ్యంలో ఈ పథకం క్రింద ఇప్పటి వరకూ ప్రారంభం కాని 3.03 లక్షల గృహాలను కూడా ఈ ఏడాది డిశంబరు కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఐదేళ్ల కాలంలో దాదాపు 15.59 లక్షల గృహాలను నిర్మించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఉందని, అయితే వీటిలో పి.ఎం.ఏ.వై.-1.0 క్రింద 8.87 గృహాలు, పిఎంఏవై-2.0 అర్బన్ క్రింద 91 వేల గృహాలు మరియు పిఎంఏవై గ్రామీణ్ క్రింద 5.81 లక్షల గృహాలను నిర్మించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వీటికి అదనంగా పిఎంఏవై-1.00 పథకం క్రింద ఇప్పటి వరకూ ప్రారంభం కాని 3.03 లక్షల గృహాలను కూడా ఈ ఏడాది డిశంబరు కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉన్నట్లు ఆయన తెలిపారు. పిఎంఏవై గ్రామీణ్ క్రింద 5.81 లక్షల గృహాలను నిర్మించాలనే లక్ష్యం పెట్టుకోగా ఇప్పటికే 3.47 లక్షల మంది ఆవాస్ యోజన యాప్ లో ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని, ఇంకా ఎవరన్నా అర్హులు ఉంటే ఈ నెలాఖరు లోపు ఈ యాప్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తిచేశారు.

**16 నెలల్లో 3 లక్షల గృహాలను పూర్తిచేశాం** ఈ గృహ నిర్మాణాలకు సంబందించి ప్రతిపక్ష పార్టీ సభ్యులు వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేయడం ఎంతో దురదృష్టకరమన్నారు. ఐదేళ్ల కాలంలో గత ప్రభుత్వం కేవలం 6.00 లక్షల గృహాలను మాత్రమే పూర్తి చేస్తే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 16 నెలల కాలవ్యవధిలోనే 3.192 లక్షల గృహాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 18.61 లక్షల గృహాలను మంజూరు చేసి, వాటిలో కేవలం 6.00 లక్షల ఇళ్లను మాత్రమే పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే 2014-19 మద్య కాలంలో తమ ప్రభుత్వ హయాంలో 8.687 లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. 2014-19 మద్య కాలంలో ఎన్.టి.ఆర్.గృహ నిర్మాణ పథకం క్రింద మంజూరు చేసి వివిధ దశల్లో ఉన్న 4.7 లక్షల గృహాలను గత ప్రభుత్వం రద్దు చేయడమే కాకుండా పూర్తయిన 2.7 లక్షల గృహాలకు రూ.920 కోట్లు చెల్లింపు చేయకుండా ఎగ్గొట్టి ఎస్సీ, ఎస్టీ, బి.సి., ఇబిసి వర్గల వారికి అన్యాయం చేయడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పక్షపాత దోరణితో ఏమాత్రం వ్యవహరించకుండా గత ప్రభుత్వం మంజూరు చేసి 18.61 లక్షల గృహాల్లో మిగిలి ఉన్న 11.90 లక్షల గృహ నిర్మాణాలను కొనసాగించడం జరుగుచున్నదన్నారు. అయితే ఈ ఇళ్లను మేమే ప్రారంభించాము అని గొప్పలు చెప్పుకుంటున్న గత ప్రభుత్వ ప్రతినిధులు వీటి నిర్మాణానికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఇళ్ల నిర్మాణానికై గత ప్రభుత్వం ఇచ్చిన రూ.1.80 లక్షల్లో రూ.1.50 లక్షలు కేంద్రప్రభుత్వ నిధులు కాగా, మిగిలిన రూ.30 వేలు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. నిధులు మాత్రమే అన్నారు. అంతేగానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేది ఆయన తెలిపారు.

**81 వేల మందికి ఇళ్ల స్థలాలు .1.15 లక్షల మందికి పొజిషన్ సర్టిఫికేట్లు** ఇళ్ల స్థలాలు కావాల్సిన వారిని గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేలో ఇప్పటి వరకు 81 వేల మందికి ఇళ్ల స్థలాలు కావాల్సి ఉందనే విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు. అదే విధంగాప్రభుత్వంలోనైనా దాదాపు 1.15 లక్షల మంది ప్రభుత్వ మరియు పోరంబోకు స్థలాలలో ఉంటున్న వారికి పొజిషన్ సర్టిఫికేట్లను అందజేయాల్సినదిగా ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో కామన్ వాల్ తో ట్విన్ హౌసెస్ నిర్మించుకునే అవకాశాన్ని కల్పిస్తూ త్వరలో జి.ఓ.ను కూడా జారీ చేయనునట్లు మంత్రి తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బిసి., పివిటిజిల గృహ నిర్మాణాలకు తమ ప్రభుత్వం అదనంగా ఇచ్చే ఆర్థిక సహాయాన్ని గత ప్రభుత్వం నిలిపివేసిందని, అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ అదనపు ఆర్థిక సహాయాన్ని పునరుద్దరిస్తూ దాదాపు రూ.3,200 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.

# సంక్రాంతి వరకూ ఆప్కో లో డిస్కౌంట్ అమ్మకాలు



**అమరావతి :నవంబర్ 25** :(వార్తా ప్రభ ప్రతినిధి) రాష్ట్ర ప్రజలకు ఆప్కో మరోసారి గుడ్ న్యూస్ తెలిపింది. వినియోగదారుల నుంచి వస్తున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని వచ్చే సంక్రాంతి వరకూ ఆప్కో షో రూమ్ ల ద్వారా 40 శాతం డిస్కౌంట్ కు చేనేత వస్త్రాలు విక్రయించనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మారుతున్న అభిరుచుల దృష్ట్యా ప్రజల్లోనూ చేనేత వస్త్రాల వినియోగంపై మక్కువ పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకుని ఆప్కో షో రూమ్ ల్లో చేనేత వస్త్రాలను 40 శాతం డిస్కౌంట్ పై విక్రయించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ప్రజలు, వినియోగదారుల నుంచి వచ్చిన స్పందన నేపథ్యంలో డిస్కౌంట్ అమ్మకాలు వచ్చే సంక్రాంతి వరకూ కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. డిస్కౌంట్ లో అమ్మకాలతో అటు ప్రజలకు చేనేత వస్త్రాలను మరింత చేరువ చేసే అవకాశం కలుతోందన్నారు. అదే సమయంలో చేనేత వస్త్రాల విక్రయాల పెరుగుదలతో నేతన్నలకు ఆర్థిక భరోసాతో కూడిన ఉపాధి లభిస్తోందని తెలిపారు.

**రూ.9 లక్షలకు పెరిగిన అమ్మకాలు** 40 శాతం డిస్కౌంట్ కు ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను విక్రయించడం వల్ల అమ్మకాలు సైతం పెరిగినట్లు మంత్రి సవిత వెల్లడించారు. డిస్కౌంట్ ఇవ్వడానికి ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కో షో రూమ్ ల ద్వారా రోజుకు సరాసరి రూ.3 లక్షల చొప్పున విక్రయాలు జరిగేవన్నారు. 40 శాతం డిస్కౌంట్ తో అమ్మకాలు ప్రారంభించిన తరవాత రోజువారీ అమ్మకాలు రూ.9 లక్షలకు పెరిగినట్లు మంత్రి సవిత తెలిపారు. డిస్కౌంట్ విక్రయాలతో పాటు చేనేత వస్త్రాల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. ప్రస్తుత ట్రెండ్ ను దృష్టిలో పెట్టుకుని చిన్నారులతో పాటు ఆయా వయస్సుల వారికి అవసరమైన రెడీ మేడ్ చేనేత వస్త్రాలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తున్నామన్నారు.

## బిజినెస్ ఎక్స్ పో ను విజయవంతం చేయాలి

***పరిశ్రమల స్థాపనకు రాష్ట్రం ఎంతో అనుకూలం***
***సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి***



**విజయవాడ, నవంబర్ 25** :(వార్తా ప్రభ ప్రతినిధి)డిసెంబర్ 12,13,14 తేదీల్లో ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బిజినెస్ ఎక్స్ పో ను నిర్వహిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథిలి తెలిపారు. ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12 నుండి 14 తేదీల్లో మూడు రోజుల పాటు విజయవాడ ఎస్ ఎస్ కన్వెన్షన్ లో నిర్వహించనున్న బిజినెస్ ఎక్స్ పో కు సంబంధించిన బ్రోచర్, ఏవీ లోగో ను లాంఛనంగా మంగళవారం గుణదలలోని హెూటల్ హయత్ లో విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కొలుసు పార్థసారథి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలతతో ముందుకు వెళ్లుతుందన్నారు. శాంతియుత వాతావరణంలో రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్రంలో పెట్టేందుకు ముందుకు వచ్చే వారి కోసం అనేక రాయితీలతో కొత్తగా పారిశ్రామిక పాలసీలను ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యం లో కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపినిచ్చారని ఈ నేపథ్యంలో ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. నూజివీడు లాంటి అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో పరిశ్రమల స్థాపనకు అనేక సానుకూల అంశాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, ఆ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు

# హక్కులతో పాటు బాధ్యతలు కూడా ముఖ్యం

**● నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్ ● ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచేందుకు కృషిచేస్తున్నాం ● మంగళగిరి నా కుటుంబంలా మారిపోయింది ● మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థినిని అభినందించిన మంత్రి లోకేష్**





**మంగళగిరి: నవంబర్ 25** :(వార్తా ప్రభ ప్రతినిధి)అందరూ రాజ్యాంగం కల్పించిన హక్కులు గురించి మాట్లాడతారు. కానీ బాధ్యతల గురించి ఎవరూ మాట్లాడరు. హక్కులతో పాటు బాధ్యతలు కూడా ముఖ్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రేపటి స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థిని కూర్మాల శ్రీ కనకపుట్లమ్మను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఉండవల్లి నివాసానికి సదరు విద్యార్థినితో పాటు కుటుంబ సభ్యులను పిలిపించుకుని మాట్లాడారు. మంగళగిరి బీఆర్ నగర్ లోని మున్సిపల్ హైస్కూల్ లో 8వ తరగతి చదువుతున్న శ్రీ కనకపుట్లమ్మ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైంది.

**నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్** ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాజ్యాంగ దినోత్సవం రోజున విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహణకు సీఎం గారితో మాట్లాడి నిర్ణయం తీసుకోవడం జరిగింది. నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్. సీఎం చంద్రబాబునాయుడు గారు, ప్రధాని నరేంద్ర మోదీ గారు కూడా యువశక్తి గురించి మాట్లాడుతున్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషిచేస్తున్నాం. అమ్మకు చెప్పకూడని పనులు చేయకూడదని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారు నిన్నటి విలువల విద్యాసదస్సు కార్యక్రమంలో చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తాం. విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులుగా మారాలి. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. ప్రతి ఏడాది స్టూడెంట్ మాక్ అసెంబ్లీ నిర్వహిస్తాం. మిమ్మల్ని చూసి మరో పదిమంది విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని మంత్రి అన్నారు. రేపటి మాక్ అసెంబ్లీలో మాకేమైనా సలహాలు, సూచనలు ఇస్తున్నారా అని మంత్రి సరదాగా వ్యాఖ్యానించారు. రేపటి కార్యక్రమానికి సీఎం గారు, స్పీకర్ గారు హాజరవుతున్నారని, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికకావడం పట్ల చాలా ఆనందంగా ఉందని, ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని విద్యార్థిని పేర్కొన్నారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలలో భోజనం బాగుందని తెలిపారు. మంత్రి స్పందిస్తూ.. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుచేస్తామని చెప్పారు.

**మంగళగిరి నా కుటుంబంలా మారిపోయింది** ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి 11వ వార్డులో నివాసం ఉండే విద్యార్థిని తండ్రి రాము పుట్టుకతో దివ్యాంగుడు. ట్రై స్కూటిపై కూరగాయలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తన ఇద్దరు కుమార్తెలకు తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సాయం అందిందని, తనకు రూ.6వేల పెన్షన్ వస్తోందని విద్యార్థిని తండ్రి రాము తెలిపారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. మంగళగిరి తన కుటుంబంలా మారిపోయిందని, మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు.

## త్వరలో రాష్ట్ర పండుగగా జగ్గన్నతోట ప్రభల తీర్థ మహెూత్సవం

***- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్***



**రాజోలు:నవంబర్ 25** :(వార్తా ప్రభ ప్రతినిధి) డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా నిర్వహించే "జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని" రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం చంద్రబాబునాయుడు సమ్మతించారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం రాజోలు పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి కోనసీమ వాసులు ఈ అంశాన్ని తీసుకువచ్చి వినతి పత్రం అందించగా మంత్రి దుర్గేష్ స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగగా జరుపుకునే సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా లక్షలాది మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే జగ్గన్న తోట ప్రభల తీర్థ మహెూత్సవానికి ప్రత్యేకత ఉందన్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక మంత్రిగా తాను, సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ తేజస్విని పొడపాటి వేర్వేరు సందర్భాల్లో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. ఈ క్రమంలో ప్రభల తీర్థాన్ని త్వరలోనే పూర్తిస్థాయిలో రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం వెంటనే సమ్మతించారని స్పష్టం చేశారు. ప్రతి ఏటా కన్నుల పండువగా జరిగే ఈ ఉత్సవానికి రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి భక్తి పారవశ్యంలో మునిగి తేలుతారన్నారు. ఎన్నో తరాల నుండి సంప్రదాయంగా వస్తోన్న ఈ ప్రభల తీర్థం జరిగే సమయంలో పండుగ వాతావరణం నెలకొని అధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందన్నారు. వీటన్నింటితో పాటు కోనసీమ వాసుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఏకాదశ రుద్రులతో పాటు వివిధ రూపాలతో తీసుకువచ్చే జగ్గన్నతోట ప్రభల తీర్థ అద్భుత ఘట్టాన్ని అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుందామని, అదే విధంగా ప్రపంచానికి చాటి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే స్మార్టు సిటీని మరింత సుందర నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

-ఇన్చార్జి కమిషనర్ ఎన్ వి ఏ. సత్యనారాయణ



**కాకినాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** కాకినాడ నగరాన్ని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన జీవించేలా మున్సిపల్ సిబ్బంది పని చేస్తారని మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ ఎన్వివి. సత్యనారాయణ అన్నారు. ఈరోజు బాహ్య పర్యటనలో భాగంగా సర్కిల్-5, 7, 11, 12 పరిధిలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇచ్చేలాగా ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు పారిశుద్ధ్య కార్మికులు సమయానికి ఇంటికి వచ్చి చెత్త సేకరిస్తున్నారా , చెత్త సేకరణ సమస్యలు ఏమైనా ఉన్నాయా అనే అంశాలను స్వయంగా విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపరిశుభ్రమైన కాకినాడ కోసం ప్రజల భాగస్వామ్యమే ప్రధాన శక్తి. ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించినప్పుడే పరిశుభ్ర నగర లక్ష్యం నిజం అవుతుంది" అని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అన్నా క్యాంటీన్ ను పరిశీలించి నాణ్యమైన ఆహారం అందుతుందా లేదా అని అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ప్రజలు తమ ఇంటిలో చెత్తను కార్మికులు రాని రోజుల్లో చెత్తను రోడ్లపై వేయడం పూర్తిగా మానుకోవాలని, ఇంట్లోనే నిల్వచేసి తదుపరి రోజు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డా. పృధ్వి చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, డి.ఇ. ఆదినారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ



**తిరువూరు,నవంబర్ 25 (వార్తాప్రభ) :** తిరువూరు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ చేయాలని ఆదేశాలతో పట్టణంలో బోసు బొమ్మ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ స్వామి దాస్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు విద్యార్థులు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేశారు అనంతరం స్వామి దాసు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేట్ వ్యక్తులకు అప్పచెప్పి వైద్య రంగాన్ని పేదలకు దూరం చేస్తుంది వైజాగ్ విజయవాడ పెద్ద పెద్ద కంపెనీలకు ప్రభుత్వ భూములను లులు మాల్ కంపెనీలకు 99 పైసలకే భూములను 99 సంవత్సరాలు లీజుకిచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ వారి ఆదాయాన్ని పెంచుతున్నారు ఈ కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొరేట్ వ్యక్తులకు ఉపయోగపడుతుంది ఒకప్పుడు ఆదాని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 50 వేల కోట్లతో వ్యాపారం చేసేవాడు నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 11 లక్షల కోట్ల రూపాయలు తో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాడు కారణం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా పెట్టుబడిదారుల చేతిలోకి వెళ్ళిపోయింది మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపే వరకు ప్రజా ఉద్యమముల ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్వామి దాస్ వెల్లడించారు.

## గుజ్జుల ఈశ్వరయ్యకు సన్మానం..



**కాకినాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** యాదవ జాతి ముద్దు బిడ్డ భారత కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో కాకినాడ మహానగరం విచ్చేసిన గుజ్జుల ఈశ్వరయ్య యాదవ్ ను, కాకినాడ ఎన్జి ఓ హోమ్ లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలుతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అఖిల భారత యాదవ మహా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మన్నే నాగేశ్వరరావు యాదవ్, గింజాల రామకృష్ణ యాదవ్ లు, జిల్లా కమిటీ సభ్యులు మల్లిపూడి శివాజి యాదవ్, బంధంబాబు యాదవ్ తదితరులు సత్కరించారు.

## నేడే బి ఆర్ అంబేద్కర్ స్మృతి వనం వద్ద మహా నిరసన

-ఎస్ సి సెల్ నేత కన్నమాల



**పెనుగంచిప్రోలు,నవంబర్ 25 (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా 26-11-2025, బుధవారం ఉదయం 9:00 గంటలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పాన్ని అగౌరవపరుస్తున్న కూటమి ప్రభుత్వ తీరును ఖండించేందుకు వైఎస్సార్సీపీ మహా నిరసన కార్యక్రమం నిర్వహించనుందనీ, వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం, రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే టి.జే.ఆర్. సుధాకర్ బాబు ఆధ్వర్యంలో ఛలో డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ స్మృతి వనం,పిడబ్ల్యూగ్రౌండ్స్,విజయవాడ. లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నందు ఉమ్మడి కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జీలు, రాష్ట్ర- జిల్లా -మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న వలసిందిగా వై సి పి పార్టీ శ్రేణులకు రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రదాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్ తన సొంత గ్రామం తోటచర్ల లో మంగళవారం పిలుపు నిచ్చారు.అలాగే ఎస్సీ విభాగం,రాష్ట్ర - జిల్లా -నియోజకవర్గ నాయకులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి ఈ మహా నిరసన కార్యక్రమంను విజయవంతం చేయాలనీ వారు కోరారు.

# కార్పొరేట్లకు దాసోహంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- మావోయిస్టులతో చర్చలు నిర్వహించాలి
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య



**కాకినాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** కార్పొరేట్ కంపెనీల లాభాల కోసమే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వారికి సహజ సంపదను దోచిపెడుతున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం హోం శాఖతో చర్చలు జరుపు కొనేందుకు అవకాశం ఇవ్వాలని కోరిన మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపడం తగదన్నారు. అలాగే తెలంగాణ వలే రాష్ట్రంలో కుల, గణన నిర్వహించి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. సిపిఐ కాకినాడ జిల్లా మహాసభలు సందర్భంగా జరగనున్న మహాసభలకు హాజరయ్యేందుకు ఆయన వచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక హోటల్లో ఈశ్వరయ్య విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు కొమ్ముకాస్తూ అడవులు గనులు ఇతర సాధసంపదను కార్పొరేట్లకు అప్పగిస్తుందని చెప్పారు. మావోయిస్టులను బలవంతంగా తీసుకుపోయి కాల్చి చంపారన్నారు. లొంగిపోతామనే సమాచారాన్ని అందించారని వారు మరల తిరిగి విడుదలైతే కార్పొరేట్లను వ్యతిరేకంగా పనిచేస్తారని ఉద్దేశంతో మావోయిస్టులను దారుణంగా హతమార్చారన్నారు. ఇవంతా ఫేక్ కౌంటర్లని చెప్పారు. అటవీ సంపాదన రక్షిస్తున్న1600 మంది గిరిజన బిడ్డలను పొట్టన పెట్టుకున్నారన్నారు. మిగిలిన మావోయిస్టులను చర్చలకు ఆహ్వానించి ఈ సమస్యను పరిష్కరించుకోవాలని ఈశ్వరయ్య సూచించారు. కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్లను మోడీ ప్రభుత్వం రద్దుచేసి వారిపై మోయలేని పని భారాన్ని మోపిందన్నారు. అలాగే ప్రైవేట్ పరం కాకుండా విశాఖ స్టీల్ ప్లాంట్కు గనులు కేటాయించి దాన్ని కాపాడుకోవాలని సీఎం చంద్రబాబుకి సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా స్టీల్ ప్లాంట్కు గనులు కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. విశాఖలో పారిశ్రామిక సదస్సు నిర్వహించి రాష్ట్రానికి 20 లక్షల కోట్లు వస్తున్నాయని చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంత ముందు అతని హయాంలో 20 లక్షలు కోట్లు తర్వాత జగన్ నయాలో 20 లక్షలు కోట్లు ఇప్పుడు 20 లక్షలు కోట్లు కలిపి 60 లక్షల కోట్లు ఎక్కడ వచ్చాయో చెప్పాలని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. కడప స్టీల్ ప్లాంట్, రామాయపట్నం పోర్టు, దొనకొండ పారిశ్రామిక వాడ కాకినాడ సెజ్ ఏమయ్యాయి వాటిని పరిస్థితిలేమిటో బహిర్గతం చేయాలన్నారు. ఎందరో త్యాగదనుల త్యాగాలతో నిర్మించుకున్న స్టీల్ ప్లాంట్ను కాపాడాలని సూచించారు ఈనెల 26వ తేదీన ఖమ్మంలో సిపిఐ వందేళ్ళ వార్షిక వేడుకలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఆ రోజు లక్ష మందితో జన సేవాదళ్ కవాతు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు జగన్ పవన్ మోడీకి భజన చేస్తున్నారే తప్పా ఇచ్చిన హామీల అమలు కోసం నిలదీయడం లేదన్నారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వాలకు సిపిఐ ప్రత్యామ్నాయ విధానంగా మారుతుందని అందుకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి యువతలో చైతన్యం పెంపొందించి అన్ని సామాజిక వర్గాలను కలుపుకుపోతామని ఈశ్వరయ్య చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు, సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, నగర కార్యదర్శి పప్పు ఆదినారాయణ, బొబ్బిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు సాంకేతిక సృష్టికర్తలు కావాలి





**విజయవాడ పశ్చిమ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** అధునాతన సాంకేతికయుగంలో టెక్నాలజీని ఉపయోగించుకోవటంతో పాటు టెక్నాలజీ సృష్టికర్తలుగా విద్యార్థులు ఎదగాలని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వరంగల్) కంప్యూటర్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ కె.వి.కాదంబరి అన్నారు. కెబిఎన్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యాన మంగళవారం 'అండర్ స్టాండింగ్ ఏఐ: వాట్ ఎవ్రీ స్టూడెంట్ షుడ్ నో' అనే అంశం మీద ప్రసంగ సదస్సు జరిగింది. ప్రధానవక్తగా పాల్గొన్న కాదంబరి మాట్లాడుతూ ఉద్యోగావకాశాలు వేగంగా మారిపోతున్న నేపథ్యంలో, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పై విద్యార్థులు సాధికారత కలిగి ఉండటం అత్యంత అవసరమన్నారు. గణితం, తార్కిక ఆలోచన, ప్రోగ్రామింగ్, సమస్య పరిష్కార నైపుణ్యం వంటి అంశాలు ఏఐ రంగంలో విజయం సాధించడానికి కీలకమన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాథమిక తత్వాన్ని పరిచయం చేస్తూ, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, న్యూరల్ నెట్వర్క్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, వాస్తవ జీవనంలో ఏఐ వినియోగాలు వంటి కీలక అంశాలను ఉదాహరణలతో వివరించారు. విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు కాదంబరి అనువర్తనాలతో కూడిన సమాధానాలు చెప్పారు. ప్రిన్సిపాల్ డా. జి. కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతికంగా సరికొత్త కోణాల్ని ఆవిష్కరించేలా తన క్రియాశీలత పెంచుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్, కంప్యూటర్ విభాగాధిపతి పి.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- జి.కొండూరు మండల తెదేపా అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లంక నాగేశ్వరరావు
- కవులూరులో రైతన్న మీకోసం లో పంచ సూత్రాల అమలుపై రైతులకు అవగాహన



**జి.కొండూరు,నవంబర్ 25 (వార్తాప్రభ) :** వ్యవసాయాన్ని లాభసాటి చేయలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లంక నాగేశ్వరరావులు అన్నారు.రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా పంచ సూత్రాల అమలుపై మండలం లోని కవులూరు గ్రామంలో మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావులు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సీఎం సందేశ లేఖ, కరపత్రాలను రైతులకు అందజేశారు. ఏపీఏఐఎంఎస్ యాప్ వినియోగంపై అన్నదాత లకు అవగాహన కల్పించి, రైతుల నుంచి సూచనలు, ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ఈ కార్యక్రమం పై విస్తృత ప్రచారం జరుగుతుందని వెల్లడించారు.రైతులను సాంప్రదాయంగా వస్తున్న పంటల సాగును కాకుండా, నూతన, లాభదాయకమైన పంటల వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించి, సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.మార్కెట్ ధరలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, దానికి అనుగుణంగా పంట మార్పిడి చేసుకునే విధానం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. పంటల సాగులో ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించడం వంటి వాటిపై కూడా రైతులను చైతన్య పర్చుతున్నట్లు వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించేలా తగిన సూచనలు చేశారు. రైతు సేవ కేంద్రంలో పనిచేసే అగ్రికల్చర్ అసిస్టెంట్తో పాటు 6గురు గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి రైతుల సమాచారాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి కె. సిహెచ్.సూరిబాబు, గరికపాడు వ్యవసాయ క్షేత్ర శాస్త్రవేత్తలు, కవులూరు గ్రామ తెదేపా నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, చెరుకూరి గంగాధరరావు, బొర్రా అశోక్, తాటికొండ భాస్కరరావు, గరిమెళ్ళ శ్రీనివాసరావు, బొర్రా భూశంకరరావు, గరిమెళ్ళ కృష్ణ, భోగినేని సురేంద్ర, సునీల్, దొప్పల బుజ్జిబాబు, హనుమంతరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేసే పంచ సూత్రాలు..

- అయిదు విధానాలతో స్పష్టమైన కార్యాచరణ..రైతన్నా.. మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- అగ్రీ టెక్కు అన్నదాతలు చేరువకావాలి సాగు విధానాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాలి..
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.....





**పెనుగంచిప్రోలు, నవంబర్ 25 (వార్తాప్రభ) :** వచ్చే అయిదేళ్లలో రైతును రాజును చేసేందుకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, కూటమి ప్రభుత్వం నుంచి మద్దతు అనే అయిదు విధానాలతో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో కలిసి పెనుగంచిప్రోలు మండలం, శనగపాడు రైతుసేవా కేంద్రంలో మంగళవారం జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతన్నా.. మీ కోసం కార్యక్రమం అమలు లక్ష్యాలను అధికారులు వివరించారు. ఆత్మీయులైన అన్నదాతలకు నా హృదయపూర్వక నమస్సులు.. మీరు పండించే ప్రతి గింజ, ప్రతి పంటా మన రాష్ట్రానికి బలం అంటూ వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధికి ప్రభుత్వం చూపుతున్న చొరవను వివరిస్తూ గౌరవ ముఖ్యమంత్రి రాసిన లేఖను చదివి వినిపించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, చీడపీడల నియంత్రణ, సాగునీటి సక్రమ నిర్వహణ, వాతావరణ సూచనలు.. ఇలా వివిధ అంశాలు నిక్షిప్తమైన, రైతులకు ప్రయోజనకారిగా ఉండే ఏపీ ఏఐఎంఎస్ యాప్ గురించి కూడా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులను మార్చుకోవాలని, చిరుధాన్యాల సాగుతో పాటు ఉద్యాన పంటలపైనా దృష్టిసారించాలన్నారు. సాగుకు సాంకేతికత తోడైతే తిరుగుండదని.. అందుకే అగ్రి టెక్ విధానాలను అనుసరించాలని సూచించారు. డ్రిప్, స్ప్రింకర్ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40 శాతం 50 వరకు పెంచి రైతు ఉత్పాదకతలో ప్రగతికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. అన్నదాతలు అగ్రిప్రెన్యూర్గా ఎదగాలని.. తమ ఉత్పత్తులకు విలువను జోడిస్తే మార్కెట్లో అధిక ధరలు లభిస్తాయన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పంటల సాగుతో పాటు పాడి పశువుల పెంపకంపైనా దృష్టిసారించడం ద్వారా అదనపు ఆదాయాలను పొందవచ్చన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటల సాగును ఉచితంగా చేపట్టవచ్చని.. అందువల్ల రైతులు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఏ డి ఏ భవాని ఎం పి డి ఓ శ్రీను వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ప్రకృతి సేద్యం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది-పిఏసీఎస్ చైర్మన్ రోశాలు

-చంద్రగూడెం గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద రైతన్నా...మీకోసం




**మైలవరం,నవంబర్ 25 (వార్తాప్రభ) :** వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని పిఏసీఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతన్నా...మీకోసం కార్యక్రమాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు తెదేపా నాయకులు,ఆర్ ఎస్ కె సిబ్బందితో కలిసి చంద్రగూడెం గ్రామంలో మంగళవారం ప్రారంభించారు.రైతులతో ముఖాముఖి నిర్వహించి రైతన్నా..మీకోసం కార్యక్రమం ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య,కోటగిరి అప్పారావు, తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు, మరియు టీడీపీ నాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శాంతి కుమారి ఎఫ్ ఎం టి (FMT) గ్రామానికి చెందిన కోటేశ్వరరావు,వి వి ఎ లు సుందరయ్య, శేషగిరి రైతులు పాల్గొన్నారు.

## కృత్తివెన్ను లో రైతన్నా.. మీకోసం



**పెడన,నవంబర్ 25 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను గ్రామంలో 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మంగళవారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..ఆధునిక వ్యవసాయానికి ఈ వేదికగా మన రైతన్నలకు సాగులో ఉన్న సమస్యలపై శాస్త్రీయ పరిష్కారాలు కొత్త పంట రకాలు దిగుబడి పెంచే ఆధునిక పద్ధతులపై శిక్షణ ఇవ్వనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వ సహకారంతో రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మన కూటమి ప్రభుత్వం, కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. రైతన్నలు కేవలం పంట పండించడమే కాదు లాభసాటిగా మార్కెటింగ్ చేసుకునేలా తీర్చిదిద్దుతాం. రైతే దేశానికి వెన్నెముక అనే నినాదాన్ని నిజం చేస్తూ వారి అభ్యున్నతికి నా వంతుగా ఎల్లప్పుడూ కృషి చేస్తాను. పంట నాటినప్పటి నుండి కోసే వరకు, ఆఖరికి మార్కెటింగ్ వరకు ప్రతి దశలోనూ రైతన్నలకు అందుబాటులో ఉండేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించాం. ఈ సందర్భంగా రైతుల సమస్యలను నేరుగా విని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారి చేసారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## మైలవరం ఎంబిఎం జడ్పీ హైస్కూల్ కి టేబుల్స్ వితరణ



**మైలవరంనవంబర్ 25 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలోని మాదాల బుల్లయ్య మెమోరియల్ జడ్పీ బాలికోనత పాఠశాల ప్లస్ గ్రంథాలయానికి విద్యార్థుల సౌకర్యార్థం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్ తన సొంత నిధులు వెచ్చించి నాలుగు టేబుల్స్ అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.రాజశేఖర్,పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బాబురావు, ఉపాధ్యాయులు సమక్షంలో మంగళవారం సి హెచ్ సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్ రూ. 15 వేలు విలువగల 4 టేబుల్స్ ను అందజేశారు.ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ తో పాటు హెచ్ఎం,సిబ్బంది దాత ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం చారుగుండ్ల ప్రసాద్ కు శాలువ కప్పి సన్మానించారు.భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారం అందిస్తామని చారుగుండ్ల స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్, నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

## రండి కదలి రండి విజయవాడ అంబేద్కర్ విగ్రహం వద్దకు



**తిరువూరు,నవంబర్ 25 (వార్తాప్రభ) :** తిరువూరు వైసిపి నాయకుడు 15 అవార్డు కౌన్సిలర్ మోదుగ ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన గోర అవమానం నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ స్వామి దాసు గారు సారథ్యంలో బుధవారం విజయవాడలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు నిరసన కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న వైసీపీ నాయకులు ఎస్సీ సెల్ నాయకులు అందరూ కుల మత రాజకీయాలకు తేడా లేకుండా కలిసి వచ్చి అంబేద్కర్ గారికి జరిగిన అవమానం మనమందరం కోటి గొంతులతో వెలగెత్తి నిరసన తెలిపి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళదాం కళ్ళు మూసుకుపోయి నిద్రపోతున్న కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిపిద్దాం అంబేద్కర్ గారి యొక్క గౌరవాన్ని మరొకసారి ప్రపంచానికి చాటి చెబుదాం మోదుగ ప్రసాద్

## 130 మందికి ఉచిత వైద్య పరీక్షలు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి ప్రజా హక్కుల పోరాట వేదిక ఆధ్వర్యంలో స్థానిక మోహన రావు నగర్ లో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జూపూడి నిమ్రా వైద్య కళాశాల వైద్యులు 130 మందికి బీపీ, షుగర్, చెవి, ముక్కు, గొంతు, దంత, కంటి సమస్యలు, ఎముకలు, కీళ్ల వ్యాధులు, చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలు, గర్భిణులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రామిక హక్కుల పోరాట సంఘం రాష్ట్ర కన్వీనర్ ఆర్.రఘు, తమ్మా రాంబాబు, నిమ్రా వైద్యులు డాక్టర్ శంకర్, డాక్టర్ సురేష్, కొండపల్లి ప్రజా హక్కుల పోరాట వేదిక నాయకులు ప్రకాష్, శ్రీనివాస్, కొండలరావు, పీర్ సాహెబ్, ఆర్.దుర్గారావు, యు.శ్రీను, అజయ్ కుమార్, వెంకటేశ్వరరావు, కృపారావు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు మినీ అంగనవాడి సెంటర్ల అప్ గ్రేడ్

**నియామక పత్రాలు అందించిన మంత్రి సుభాష్**



**కె. గంగవరం, నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలంలో నిర్వహిస్తున్న నాలుగు మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి సెంటర్ లుగా అప్ గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అప్గ్రేడ్ అయిన అంగన్వాడి వర్కర్లకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేశారు. మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడంతో కొత్త కొంపలు, నీలగిరి పేట, కొనరేవు పాడు, నల్లచెరువు గట్టు అంగన్వాడి కేంద్రాలు ఇకనుంచి పూర్తిస్థాయిలో సేవలు అందించనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% అంగన్వాడి సెంటర్ల ద్వారా విద్యతో పాటు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో కృషి చేస్తుందన్నారు. అంగన్వాడి సెంటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తగిన నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వివి వరహాలక్ష్మి, సూపర్వైజర్లు పార్వతి, మాణిక్యంబ, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచారం



**చేజర్ల నవంబర్ 25 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలో అన్ని సచివాలయాల పరిధిలో రెండవ రోజు వ్యవసాయ అధికారులతో తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఆంధ్ర రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో మరియు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు ఆత్మకూరు నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు తాళ్లూరి గిరినాయుడు సలహాలతో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు వ్యవసాయ అధికారులతో కలిసి ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు.

## ధాన్యం తూకంలో తేడా వస్తే కఠిన చర్యలు తప్పవు.

***లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ ఎన్. ఈశ్వరరావు హెచ్చరిక.***



**చల్లపల్లి: అవనిగడ్డ: నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** ధాన్యం తూకంలో తేడా గమనిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ ఎన్. ఈశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ఆదేశాల మేరకు చల్లపల్లి మండలం యార్లగడ్డ , వక్కలగడ్డ లలో ధాన్యం కొనుగోలు కేంద్రంల ద్వారా తరలించే ధాన్యం ను ఖాటా వేయటానికి వినియోగించే మేస్త్రిల ఎలక్ట్రిక్ ఖాటా , మిల్లుల వద్ద ఉండే ఖాటాలను రైతులు, %ఎ%పిడిఎస్ డిటి శ్రీనివాసరావు మండల వ్యవసాయ అధికారి కె. మురళీ కృష్ణ సమక్షంలో జిల్లా తూనికలు, కొలతలు ఇన్స్పెక్టర్ ఎన్.. ఈశ్వరరావు తనిఖీలు నిర్వహించారు.. రైతుల ధాన్యంను ఖాటాకు వినియోగించే మెషిన్లలో ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా సంబంధిత నిర్వాహకులు చూసుకోవాలనీ, ఏమైనా వ్యత్యాసాలు గమనించిన యెడల కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఇన్స్పెక్టర్ ఎన్ .ఈశ్వరరావు హెచ్చరించారు. కార్యక్రమంలో విఆర్ఓలు, విభాగాలు పలువురు రైతులు ఫాల్గొన్నారు.

# మహిళా శక్తికి భారీ తోడు

- ఆమనగల్లో రూ.2.35 కోట్ల వడ్డీరహిత రుణాల పంపిణీ.
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.





**ఎల్బీనగర్/వార్తప్రభ(నవంబర్ 25):** ఆమనగల్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 4 మండలాలకు చెందిన స్వయం సహాయక మహిళా సంఘాలకు మొత్తం రూ.2,35,72,000/- విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ఆయన, రాష్ట్రవ్యాప్తంగా 3.50 లక్షల సంఘాలకు మూడో విడత వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంట్, 500 రూపాయల గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, రుణాల లభ్యతతో పాటు పాఠశాల యూనిఫాంల కుట్టింపు, పెట్రోల్ బంకుల నిర్వహణ, శక్తి క్యాంటీన్ల ఏర్పాటు వంటి పలు కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చేజర్ల తహసీల్దారు కార్యాలయం ఎదుట గిరిజనులు నిరసన

**స్మశాన వాటిక కోసం బహుజన గిరిజనులు పోరాటం**

**మాముడూరు గిరిజనులకు అండగా నిలిచిన బహుజన సమాజ్ పార్టీ**



**చేజర్ల నవంబర్ 25 (వార్తాప్రభ)** మండలంలోని మాముడూరు గ్రామ గిరిజనుల స్మశాన వాటిక సంబంధించి బహుజన సమాజ్ పార్టీ 15 రోజుల క్రితం ఆర్డీవోని కలవడం జరిగినది. ఆర్డీవో ఆదేశించిన చేజర్ల మండల ఎమ్మార్వో స్పందించడం లేదు కనుక మంగళవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మాముడూరు గ్రామ గిరిజనులు బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు చేజర్ల మండల రెవెన్యూ ఆఫీసు ముందు నిరసన తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు టి కృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా టి కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు కావస్తున్నా ఈనాటికి దళిత గిరిజనుల పరిస్థితి మరణిస్తే పూడ్చి పెట్టుకొని స్థలం లేని పరిస్థితిలో ఉన్నారని అగ్రవర్ణ పార్టీలన్నీ బహుజనులను ఓటుకు మాత్రమే ఉపయోగించుకుంటు న్నాయి వారి యోగక్షేమాలు విస్మరిస్తున్నాయి. దళిత గిరిజనులు బ్రతికున్నప్పుడు వారికి ఎలాగో సరైన వసతులు లేకుండా జీవిస్తున్నారు. కనీసం చనిపోయినప్పుడు పూడ్చి పెట్టుకొని స్థలం కూడా లేకుండా ఈ భారతదేశంలో జీవిస్తున్నారు. స్మశానం కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితిలో బహుజనులు జీవిస్తున్నారని మాట్లాడారు. ఇకనైనా బహుజనులు కళ్ళు తెరిచి బహుజన సమాజ్ పార్టీని ఆదరించవలసినదిగా కోరారు. బహుజనులు అధికారం కైవసం చేసుకుంటేనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు.

## రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నాం

**-రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ**



**విజయవాడ (జి.కొండూరు)నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్‌లో భాగంగా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా కృషిచేస్తున్నామని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. పాన్ ఇండియన్ సోషియో కల్చర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లోని ప్రముఖులకు రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ ఐలాపురం కన్వెన్షన్ హాలులో జీవిత సాఫల్య పురస్కారాలు, అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సిఇఒ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ముఖ్యఅతిథిగా శైలజ మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు మేలు చేస్తున్నాయ న్నారు. రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం ఎంతో మేలు చేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందటానికి పలు సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ వికసిత్ భారత్-2047లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పథకాలు ప్రజలను మరింతగా ఆర్థికంగా బలోపేతం చేయటానికి కృషిచేస్తున్నా మన్నారు. ఆర్థిక వృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, మౌలిక సదుపాయాలు, సామాజిక సంక్షేమం, సులభతర వ్యాపారం, జీవనం వంటివాటిలో భారత్ తన లక్ష్యాలను నిర్దేశించుకుందన్నారు. కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ సమాజంలోని వ్యక్తుల ప్రతిభను గుర్తించి మన రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించేలా పలు సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయని అన్నారు. రచయితలూ, కవులూ, కళాకారులు, చిత్రకారులు, మేధావులూ సమాజ అభ్యున్నతికి కృషిచేస్తున్నారన్నారు. తాము కూడా శ్రీశ్రీ కళావేదిక ద్వారా ఆయా కార్యక్రమాల్లో అందరినీ భాగస్వాములను చేస్తున్నామన్నారు. ఎపి మీడియా అకాడమీ మాజీ కార్యదర్శి ఎం.బాలగంగాదర్‌తిలక్, శ్రీ విజ్ఞాన వేదిక ఫౌండర్ చెరుకువాడ రంగసాయి, డాక్టర్ పౌల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్‌పర్సన్ వి.వరలక్ష్మి, వాస్తుశాస్త్ర నిపుణులు కెవి రెడ్డి తదితరులు మాట్లాడారు. పాన్ ఇండియన్ సంస్థ వ్యవస్థాపకులు అద్దంకి రాజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గొల్లపల్లిలో ఎన్.ఎస్.ఎస్ స్పెషల్ క్యాంప్ ప్రారంభం

**చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్ నిర్వహణ**




**చేజర్ల నవంబర్ 25 (వార్తాప్రభ)** చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం స్పెషల్ క్యాంప్ కార్యక్రమాన్ని మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో మంగళవారం ప్రారంభించడం జరిగింది. గొల్లపల్లి గ్రామంలో 25వ తేదీ నుండి డిసెంబర్ ఒకటవ తేదీ వరకు వారం రోజులు పాటు జరుగు తుందని కోఆర్డినేటర్ కామర్స్ లెక్చరర్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవ దృక్పథం పెంపొందించడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ద్వారా విద్యార్థి దశ నుంచే విద్యార్థుల్లో శ్రమ సేవ గుణాలు కష్టపడే తత్వం ప్రజాసేవ దేశభక్తి వంటి గుణాలు అభివృద్ధి చెందతాయని తెలిపారు. అలాగే గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట కృష్ణారెడ్డి అంగన్వాడీ కార్యకర్త పి పద్మ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్ సీని సందర్శించిన కుష్టు వ్యాధి నిర్మూలన సెంట్రల్ మానిటరింగ్ టీమ్



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కుష్టు వ్యాధి నిర్మూలన సెంట్రల్ మానిటరింగ్ టీమ్ మంగళవారం సందర్శించింది. పీహెచ్ సీలో కుష్టు వ్యాధికి సంబంధించిన అన్ని రిజిస్టర్లు, రికార్డులను సీనియర్ సీఎంవో డాక్టర్ శాంతా రామ్, ఆర్ఎల్టీఆర్ఐ అస్కా డాక్టర్ రీతితి తివారీ, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ భాను నాయక్ తదితరులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కొనసాగుతున్న కుష్టు వ్యాధి నిర్మూలన క్యాంపెయిన్, వివిధ అంశాలపై చర్చించారు. బృందం మైక్రో యాక్షన్ ప్లాన్ ను ధ్రువీకరించింది. అనంతరం కేతనకొండ గ్రామంలో క్షేత్ర స్థాయిలో ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్టేట్ కన్సల్టెంట్స్ డాక్టర్ శాంతి, సత్యవతి, ఇబ్రహీంపట్నం పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ ఫర్వీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ అవార్డు గ్రహీత పుట్ట నాగేశ్వరరావుకు అభినందన వెల్లువ



**మిర్యాలగూడ, నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతి నిధి)** సీనియర్ ఫోటో జర్నలిస్ట్ పుట్ట నాగే శ్వరరావు ఇటీవల భువనేశ్వర్ ( ఒరిస్సా) లో జాతీ య ఉత్తమ ఫోటో జర్నలిస్టు గా అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షుడు సింగం వెంకటరమణ, ఉపాధ్యక్షుడు కంది వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల విజయ్ కుమార్ సహాయ కార్యదర్శులు నగర భాస్కర్, కా రింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సందర్శకులను అలరించిన "లక్ష్మీ శాంకరీ శిష్య బృందం" కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి, నవంబర్ 25 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త నిర్వహణ లో గత పది రోజుల నుండి నిర్వహిస్తున్న "గాంధీ శిల్ప బజార్" హస్తకళల ఉత్సవం తో ముగిసింది. సందర్శకులు హస్తకళా ఉత్పత్తులకు మంచి ఆదరణ చూపించారు అని హస్తకళాకారులు తెలిపారు. మంగళవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం లక్ష్మి శాంకరి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, పుష్పాంజలి, మూషిక వాహన, నారాయణతేయ్ నమో నమో, దశావతార శబ్దం, అయిగిరి నందిని, కృష్ణం కలయసఖి, త్లన, జనుత షాబాన్, ఒకపరి కోకాప్రి, శ్రీమన్నారాయణ ,జతిస్వరం, శివాష్టకం, విఙ్ఞ రాజాం భజే అంశాలను అరుణ, అనఘా, కావ్య హిమబిందు, స్పృహ, తేజస్విని, సమీక్ష, తాన్యా, శరణ్య, హర్షివేద, హాన్విక, యశస్వి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## కోడూరు ప్రధాన రహదారి వెంబడి రివిట్మెంట్ వాల్ నిర్మించండి సారు..!



**కోడూరు, నవంబర్25( వార్తా ప్రభ) :** కోడూరు-అవనిగడ్డ ప్రధాన రహదారి వెంబడి పంట కాలువ పక్కన రివిట్మెంట్ వాల్ నిర్మించాలని కోడూరు మండల ప్రజలు కోరుతున్నారు. పంట కాలువ వైపు రివిట్మెంట్ వాల్ లేని కారణంగా కోడూరు రోడ్డు నిర్మాణ దశలోనే పలు చోట్ల పంట కాలువ వైపుకు కృంగ సాగింది. అది క్రమేపీ పెరిగి జయపురం సమీపంలో రోడ్డు కృంగినది. మొంథా తుఫాన్ ప్రభావంతో పంటకాలువ వైపు చెట్లు విరిగిపోవడంతో అనేక చోట్ల రోడ్డు పంట కాలవ వైపుకు జారుతుంది. కావున ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి, కోడూరు-అవనిగడ్డ రోడ్డు సమస్య పునరావృతం కాకుండా పంట కాలవ వెంబడి రివైట్మెంట్ వాల్ నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుచున్నారు.

## నాణ్యతలేని ఆభరణాలకు హాల్ మార్క్ ముద్రణ.

***కాకినాడలో ఘరానా మోసం..***



**కాకినాడ : నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు వినియోగదారులు తప్పనిసరిగా హాల్ మార్క్ గుర్తింపు చిహ్నం చూసి కొనుగోలు చేస్తారు.. ఈ చిహ్నం వినియోగదారులకు నమ్మకం కలిగిస్తుంది. హాల్ మార్క్ ఉంటేస్వచ్ఛమైన బంగారు ఆభరణాలు నిరభ్యంతరంగా కొనుగోలు చేయవచ్చు. కాకినాడ దేవాలయం వీధిలో ఒక షాపులో నాణ్యత లేని బంగారు ఆభరణాలపై కేవలం వందల రూపాయలకే హాల్ మార్క్ వేస్తున్న దుకాణంపై బిఎస్ఐ అధికారులు దాడులు చేసి యంత్ర పరికరాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. బిఎస్ఐ(బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్)జాయింట్ డైరెక్టర్ టీ. అర్జున్, ఇతర అధికారులు బృందం మంగళవారం సాయంత్రం దాడులు చేసి యంత్ర పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. వినియోగదారులు ఆభరణాలను కొనేముందు నాణ్యత తప్పనిసరిగా చూసుకోవాలని సూచించారు.

## ఆర్టీసీ కార్మికుల ఆందోళన

**నూజివీడు, నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):** పట్టణ పరిధిలోని ఏపీఎస్ఆర్టీసీ గ్యారేజ్ వద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ కార్మిక నేత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీలో అధికారులు చేసిన అవినీతి భాగోతానికి కార్మికులను బలి చేస్తూ అన్యాయంగా సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. కార్మికులపై సస్పెన్షన్ తక్షణమే ఎత్తివేయాలని, అవినీతిపై సమగ్ర విచారణ నిర్వహించి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులకు న్యాయం జరిగే వరకూ అవిశ్రాంత పోరాటం కొనసాగిస్తామని కృష్ణ ప్రసాద్ హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## జగన్ మీద సౌండ్ తగ్గింది...మ్యాటర్ అదేనా ?

: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మీద జేసీ ఫ్యామిలీ జోరు అయితే తగ్గించిందా అన్న చర్చ నడుస్తోంది. గతంలో మాట్లాడితే చాలు జగన్ మీద పెద్ద ఎత్తున విరుచుకుని పడే జేసీ ఫ్యామిలీ ఇపుడు సౌండ్ తగ్గించింది అని అంటున్నారు. వ్యూహాత్మకమైన వైఖరిని ప్రదర్శిస్తోంది అని అంటున్నారు. దానికి కారణాలు చాలానే ఉన్నాయని అంటున్నారు. జూనియర్ జేసీ రూటు : ఇదిలా ఉంటే మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డి కుమారుడు జేసీ పవన్ రెడ్డి వైసీపీలో చేరేందుకు చూస్తున్నారు అని అంటున్నారు. ఆయన జగన్ కి సన్నిహితుడు అని కూడా అంటున్నారు. నిజానికి జేసీ పవన్ మొదట్లో వైసీపీలో చేరుతారు అని వినిపించింది. అయితే తండ్రి పిన తండ్రి టీడీపీలో ఉండడంతో ఆయన కూడా అదే దారిలో నడిచారు అని అంటున్నారు ఇక 2019లో అనంతపురం ఎంపీ సీటు ఇచ్చిన టీడీపీ 2024లో మాత్రం టికెట్ ఇవ్వలేదు. దాంతో పవన్ రాజకీయ ఆశలు అలాగే ఉండిపోయాయి. ఈ క్రమంలో ఆయన 2029 ఎన్నికల మీద ఫోకస్ పెట్టారు అని అంటున్నారు. ఆయన అనంతపురం నుంచి ఎంపీగా పోటీకి దిగాలని చూస్తున్నారు అని అంటున్నారు. దాని కోసం వైసీపీ వైపు చూస్తున్నారు అన్నది టాక్ వినిపిస్తోందిఇదిలా ఉంటే టీడీపీలో ఒక ఫ్యామిలీకి ఒక్కటే టికెట్ అని ఒక రూల్ అయితే ఉంది. దాంతో జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడు తాడిపత్రి ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అస్మిత్ రెడ్డికే టికెట్ దక్కుతుందని అంటున్నారు. దాంతో పవన్ రెడ్డి తన రాజకీయం తాను చూసుకోవాలని భావిస్తున్నారు అని అంటున్నారు. ఒకే కుటుంబానికి చెందిన వారు రెండు పార్టీలలో ఉండడంతో తప్పు లేదని కూడా ఆయన అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. ఆ విధంగా చేస్తే తమ కుటుంబంలో పదవులు అందరికీ దక్కుతాయి అన్న ఆలోచన కూడా ఉంది అని అంటున్నారు.

## మల్లవోలు లో టార్బలిన్ లు పంపిణీ



పెడన నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి) పెడన నియోజకవర్గం లోని గూడూరు మండలం మల్లవోలు గ్రామంలోని రైతులకు ప్రభుత్వం తరపున ఆర్ఎస్కే-1 ఆర్ఎస్కే-2 ద్వారా టార్పులిన్ షీట్లను ఈరోజు పంపిణీ చేశారు. పంటలను వర్షాల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయం రైతులకు ఎంతో ఉపయోగకరమని నాయకులు తెలిపారు.టార్పులిన్ పంపిణీ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ అధ్యక్షులు ముద్దినేని వెంకటేశ్వరరావు నాయకులు బాసన్ శెట్టి శ్రీనివాసరావు బత్తిన వీరబాబు అల్లు బాల పూల నాగరాజు గణేష్ జరుగు కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.రైతుల సంక్షేమం కోసం ఇటువంటి పథకాలు మరిన్ని అమలు చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుద్యోగులకు సువర్ణ అవకాశం ఎం ఎస్ ఎం ఈ రుణాలు

**ఎంపీడీవో చిన్న రాట్నాలు**



**విస్సన్నపేట నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నిరుద్యోగ యువతి యువకులకు ఎం ఎస్ ఎం ఇ రుణాలు వారి ఆర్థిక ఎదుగుదలకు పరమపద సోపానాలు అని ఎంపీడీవో చిన్న రాట్నాలు అన్నారు. రెండు కోట్ల 50 లక్షల రూపాయలు వరకు బ్యాంకు సహకారంతో పలు పరిశ్రమల స్థాపించవచ్చున్నారు. సాంబ్రాణి పుల్లలు పేపర్ ప్లేట్స్ కొవ్వొత్తులు ఆర్గానిక్ ఎరువులు జిరాక్స్ కంప్యూటర్ సెంటర్ కిరాణా షాప్స్ సూపర్ బజార్ తదితరాలలో ఏర్పాటు చేసుకోవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఇండస్ట్రియల్ సెంటర్ పి ఐ ఓ లావణ్య పాల్గొన్నారు.

## త్యాగమూర్తులు తల్లిదండ్రులు



త్యాగానికి ప్రతీకలు
కాంతిలీను క్రొవ్వొత్తులు
జగతిలో తల్లిదండ్రులు
నింగిలో రవిచంద్రులు
అద్భుతమైన సేవలు
సాటిలేనివి ప్రేమలు
అమ్మానాన్నలు ఇలలో
కనిపించే ఇలవేల్పులు
కన్నోళ్లను మించినోళ్లు
ఎక్కడా లేరు లేరు

వారి వంటి గొప్పవారు
వెదికినా గాంచలేరు
నిరంతరం కృతజ్ఞతలు
కన్నవారికి తెలపాలి
అవసాన దశలోన
ప్రేమగా చూడాలి

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

## పొగాకు వ్యసనం మానండి... జీవితం బంగారు బాటలా మార్చుకోండి

**ఎన్ ఎస్ ఎస్ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ కే రమేష్ పిలుపు**







**విజయవాడ పశ్చిమ, నవంబరు 25: (వార్తా ప్రభ ప్రతినిధి)**కుటుంబ భవిష్యత్తు, తమ ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని ప్రజలంతా పొగాకు కి బానిస కాకుండా వినియోగానికి దూరంగా ఉండాలని ఎన్ ఎస్ ఎస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ కె.రమేష్ పిలుపునిచ్చారు. కె.బి.ఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మంగళవారం పి. నైనవరం, అంబాపురం గ్రామాల్లో పొగాకు వ్యతిరేక అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమేష్ మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల అనేక వ్యాధులతో పాటు క్యాన్సర్ వంటి తీవ్రమైన ప్రాణాంత వ్యాధులు కూడా సోకుతాయన్నారు. పొగాకు వినియోగించేవారి చుట్టుపక్కల ఉన్నవారి మీద కూడా పొగాకు దుష్ప్రభావం కలుగుతుందన్నారు. గుట్కా, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తులను ప్రజలు బహిష్కరించి, ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. పి. నైనవరం సర్పంచ్ బి.సోమయ్య మాట్లాడుతూ ఏడు రోజుల ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తూ, గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ కార్యకర్తలు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కెబిఎన్ కళాశాల తమ గ్రామానికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ఆయా గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. పెద్దవారిని ప్రత్యేకంగా కలిసి పొగాకు వినియోగం మానాలని చెబుతూ, వాటి వల్ల కలిగే నష్టాలను వివరించారు. హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, జోసెఫ్, పంచాయితీ సెక్రటరీ కె.సతీష్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.పవన్, జి. సూర్యనారాయణ,.. ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

## వీధి కుక్కలకు ఆహారం పెట్టే ప్రదేశాలు మరిన్ని పెంచండి

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర పరిధిలోని వీధికుక్కలకు ఆహారం పెట్టు ప్రదేశములు మరిన్ని పెంచమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్. యం. అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా టిక్కిల్ రోడ్డు, మొగల్రాజపురం, మదర్ తెరిసా జంక్షన్, పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్డు, లయోలా కాలేజ్ రోడ్డు, ఈఎస్ఐ హాస్పిటల్ రోడ్డు, వెటర్నరీ కాలనీ, గులాబీ తోట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వీధి కుక్కలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆహారం పెట్టు ప్రదేశాలను నగర పరిధిలోని మరిన్ని పెంచాలని, జంతు ప్రేమికుల సౌజన్యంతో ఈ ప్రదేశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు.గుణదల ఈఎస్ఐ హాస్పిటల్ రోడ్డు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, ఇంజనీర్లు అందరూ తమ తమ పరిధిలో ఉన్న అభివృద్ధి పనులను కాంట్రాక్ట్ లో ఉన్న గడువు లో పూర్తి చేయించేటట్టు చర్యలు తీసుకోవాలని, అనుకున్న సమయానికి పనులన్నీ పూర్తి అయ్యేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం గులాబీ తోట వద్ద గల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్రాగునీటి, వాడుక నీటి సరఫరా, ఆహారంలో నాణ్యత, సమయపాలన, పారిశుద్ధ్య నిర్వహణ లో ఎటువంటి లోపం ఉండరాదని, అధికారులు తమ తమ అన్న క్యాంటీన్ ను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఏమైనా మరమ్మతులు ఉన్నచో వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## మోకాళ్ళ నొప్పులను నిర్లక్ష్యం చేయరాదు

**- డాక్టర్ ఓలాస్ గోరా**




**విజయవాడ, నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**"జీవనశైలి మార్పుతో మోకాళ్ళ కీళ్ళ నొప్పులు సమస్య కూడా ఎక్కువైంది. ఈ ఆధునిక యుగంలో స్థూలకాయం మోకాళ్ళ నొప్పులకి ప్రధాన కారణమైంది. అధిక సమయం నుంచుని ఉండటం, మేడ మెట్లు ఎక్కువసార్లు ఎక్కి దిగడం కూడా మోకాళ్ళ నొప్పులకు కారణం అవుతున్నాయి, కీళ్ళు అరిగిపోవడం, కీళ్ళ కండరాలు, లిగమెంట్లు బలహీనం అవడంతో మోకాళ్ల కీళ్ళ నొప్పుల సమస్య తలెత్తుతోంది" అని ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డా?ఓలాస్ గోరా పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హెరీమ్లో డా?సమరం అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని "మోకాళ్ళ నొప్పులు-ఫిజియోథెరపీ" అంశంపై సవివరంగా ప్రసంగించారు. ఆయన ఇంకా మాట్లాడుతూ మోకాళ్ళ కీళ్ళ నొప్పులు ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స పొందితే చక్కని ఫలితాలు ఉంటాయన్నారు. కీళ్ళ కండరాలు, లిగమెంట్లు బలోపేతం చేయడానికి కీళ్ళ ఎక్సరసైజులు అవసరం అన్నారు. కీళ్ళు మరింత డ్యామేజ్ అయితే సర్జరీ తప్పదన్నారు. సర్జరీ అవసరం అయినవాళ్ళకి కొన్ని రోజులు, వారాల ముందు నుంచి ఫిజియోథెరపీ చేసినట్లయితే సర్జరీ నుండి కోలుకోవడం తేలికవుతుందన్నారు. సర్జరీ తర్వాత కూడా ఫిజియోథెరపీ చేసినట్లయితే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. మోకాళ్ళ కీలు నొప్పి విషయంలో లేజర్ చికిత్స, టి.ఆర్.థెరపీ, ఎస్.ఐ.ఎస్.థెరపీ, ఆర్.పి.ఎస్.డబ్ల్యు.థెరపీ వంటి అత్యాధునిక చికిత్సలు మంచి ఫలితాలని ఇస్తాయన్నారు. కీళ్ళ నొప్పులు ఉన్నవాళ్ళందరికీ ఒకే రకమైన చికత్స ఉండదని, ఒక్కొక్కరికీ ఒక్కో రకమైన చికిత్స అవసరం అవుతుందన్నారు. ఫిజియోథెరపిస్ట్ పర్యవేక్షణలో చికిత్స పొందాలని అన్నారు. సదస్సులో పాల్గొన్న పలువురి ప్రశ్నలకు ఆయన సందేహ నివృత్తి చేసారు.

## విభిన్న రీతిలో క్రిస్మస్ కేకు తయారీ

**యునైటెడ్ కాలేజ్ ఆఫ్ హెూటల్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల ప్రదర్శన**



**విజయవాడ:-నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సెమీ క్రిస్మస్, క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని యునైటెడ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెూటల్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు ప్రత్యేకంగా తయారుచేసిన వార్షిక కేకు మిక్సింగ్ విశేషంగా ఆకట్టుకుంది. మాచవరంలోని నార్లవారి వీధిలో నిర్వహిస్తున్న యునైటెడ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెూటల్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, చెఫ్ సిబ్బంది పాల్గొని పండగ వాతావరణంలో కేక్ మిక్సింగ్‌ను రూపొందించారు. డ్రై ఫ్రూట్స్, నట్స్, క్యాండీడ్ పీల్స్, సుగంధ మసాలా దినుసుల సంప్రదాయ మిక్స్‌తో ఆయా పదార్థాలను వైన్/రసాలతో మిళితం చేశారు. ఈ సందర్భంగా కాలేజ్ డైరెక్టర్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ, యునైటెడ్ కాలేజ్ ఆఫ్ హెూటల్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ 2020లో ప్రారంభించామని నాటి నుండి ప్రతిఏటా క్రమం తప్పకుండా కేక్ మిక్సింగ్ తయారీని జరుపుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు తమ కళాశాల నుండి 1000కి పైగా విద్యార్థులు డొమెస్టిక్ మరియు ఇంటర్నేషనల్ ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. హెూటల్ మేనేజ్‌మెంట్ కోర్సుకు మంచి ఉద్యోగ భవిష్యత్తు ఉందని చెప్పారు. ఇది ఆత్మ బంధంతో కూడిన వేడుకలను సూచిస్తుందన్నారు. అతిథులు శతాబ్దాల నాటి సంప్రదాయంగా కేక్ మిక్సింగ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఎన్నో విషయాలు తెలుసుకుని ఆనందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలేజ్ కరస్పాండెంట్ కరీమా, ప్రిన్సిపాల్ జంపన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగుల మహెూత్సవం మరియు పెద్ద తిరునాళ్ళ గోడ పత్రిక ఆవిష్కరించిన పాలక వర్గం



**పెనుగంచిప్రోలు, నవంబర్ 25( వార్త ప్రభ)** శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ చైర్మన్ మరియు ధర్మకర్తల మండల సభ్యులు అధ్యక్షతన శ్రీ అమ్మవారి దేవస్థానం నందు పాలకమండలి సాధారణ సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ క్రింది తెలిపిన పలు తీర్మానాలు ఆమోదించడం జరిగినది. 2026 శ్రీ అమ్మవారి రంగుల మహెూత్సవము సందర్భముగా సాంకేతిక విభాగం వారు వివిధ పనుల నిమిత్తం తయారు చేసిన అంచనాలకు ఆమోదము చేయుట జరిగినది.శ్రీఅమ్మవారి రంగుల మహెూత్సవము మరియు పెద్ద తిరునాళ్ల సందర్భంగా సాంస్కృతి కార్యక్రమములు, వేషధారణలు నిర్వహించుటకు ఆమోదము తెలుపుట జరిగినది. ? అమ్మవారి దేవస్థానం నందు ఉన్న వార్షిక పనివార్లకు గత సంవత్సరం చెల్లింపుల పై 10% పెంపుదల చేసి చెల్లించుటకు ఆమోదము, 2026 శ్రీ అమ్మవారి రంగుల మహెూత్సవము మరియు పెద్ద తిరునాళ్లకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించుట జరిగినది.కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కిశోర్ కుమార్ మరియు ఆలయ చైర్మన్ జంగా ల శ్రీనివాసరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు అధికారులు అమ్మవారి మాలధారణ ప్రచార సమితి సభ్యులు పాల్గొన్నారు

## బెజవాడ కనకదుర్గమ్మ వారికి 27 గ్రాముల బంగారు సూత్రాలు బహుకరణ



విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడలోని ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి చిత్తూరు పట్టణానికి చెందిన భక్తురాలు లక్ష్మీ శిల్ప 27 గ్రాముల బంగారు సూత్రాల తాడును విరాళంగా అందించారు. ఈ బంగారు ఆభరణం విలువ సుమారు ?3.50 లక్షలు (మూడు లక్షల యాభై వేల రూపాయలు) ఉంటుంది. ఈ విరాళాన్ని ఆలయ అధికారులు స్వీకరించారు. అనంతరం, దాత లక్ష్మీ శిల్పకు ఆలయ అర్చకులు మరియు వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. అలాగే, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రంతో పాటు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

## వి ఎమ్ సీ అధికారులు రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం





**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన. ఈ సమావేశంలో నగర పరిధిలో గల ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, వాటర్ చార్జీలు, డ్రైనేజీ చార్జీలు ప్రతి ఇంటికి వెళ్లి, ప్రజలకు వారి పన్నువకాయలను తెలియపరిచి పన్ను వసూలు చెయ్యాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో గల అన్ని ఖాళీ స్థలాలు, ఖాళీ స్థలాలుగానే ఉన్నాయా లేదా వాటి పైన ఇల్లు నిర్మించారా, ఒకవేళ ఇళ్లను నిర్మిస్తే వాటికి తగ్గట్టుగా ఖాళీ స్థలాల పన్నును ఇంటి పన్నుకి మార్చాలని, ఇంటి పన్నులు ఉన్న అసెస్మెంట్లకు నగరపాలక సంస్థ జారీ చేస్తున్న డిమాండ్ కు తగ్గట్టుగా ఉందా లేదా, ఒకవేళ అదనముగా రూములు నిర్మించిన, ఫ్లోర్లు నిర్మించిన, ఆ మార్పుకు తగ్గట్టుగా పన్నును మార్చాలని, రెసిడెన్షియల్ గా ఉన్న ఆస్తి కమర్షియల్ గా మారితే దానికి తగ్గట్టుగా పన్ను వేయాలని అన్నారు. అడ్మిన్ సెక్రటరీలు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి కచ్చితంగా పూర్తి చేయాలని అన్నారు. అలాగే ప్రజలు కూడా సిబ్బంది తమ వద్దకు వచ్చినప్పుడు సహకరించాలని, పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్లు హెలెన్, ఏ యూ బి శర్మ, డి.శ్రీనివాస్, రెవెన్యూ ఆఫీసర్లు, ఇన్స్పెక్టర్లు, పాల్గొన్నారు .

## ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల తనిఖీ చేసిన ఆయుష్ డైరెక్టర్



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 25(వార్తాప్రభ)**కానుమోలు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ను ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్ ఐఏఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వైద్యశాలకు సప్లై అయినటువంటి మందులు వాటి క్వాలిటీని పరీక్షించి సంతృప్తి చెందారు. అలాగే స్థానికంగా ఉన్నటువంటి గ్రామస్తులతో మాట్లాడి హాస్పటల్ యొక్క అవసరతలు తెలుసుకొని హాస్పటల్ కు కావాల్సినటువంటి అదనపు స్టాప్ విషయంలో వారి పూర్తి సహకారాలు అందిస్తామని తప్పకుండా స్టాప్ ని కేటాయిస్తామని చెప్పారు. అంతేకాకుండా పంచకర్మ ట్రీట్మెంట్ కోసం పంచకర్మ తెరపిస్తులని కొత్తగా అపాయింట్ చేస్తామని గ్రామస్తులకి హామీ ఇచ్చారు. .అలాగే డైరెక్టర్ హాస్పిటల్ యొక్క పరిశుభ్రతని ఆసుపత్రి పరిసరాలను అన్నిటినీ పరిశీలించి పరిశుభ్రత విషయంలో పూర్తి సహాయ పూర్తిగా సంతృప్తి చెందడం జరిగినది అలాగే ఆ ఆసుపత్రిలో రికార్డులను రిజిస్టర్స్ అన్నిటిని కూడా వెరిఫై చేశారు. అన్నింటిని పరీక్షించి ఆసుపత్రి విషయంలో వారి సంతృప్తిని వ్యక్తపరిచారు. వైద్య అధికారి డాక్టర్ శ్రీమతి వాహిని ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాగంటి సురేష్ , కొండపల్లి హరిబాబు, లైబ్రేరియన్ రహీం, డిస్పెన్సరీ తరపున ఆయుష్ డిపార్ట్మెంట్ తరపున టీం మరియు డిప్యూటీ డైరెక్టర్ ధనుంజయ్, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కుమార్, పిఎంయు టీం మరియు క్రాంతి తేజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలు

**మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు అవగాహన సదస్సులు..**






**.విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి, మహిళా సాధికారతే లక్ష్యంగా,పశ్చిమ లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు, డ్వాక్రా మహిళలకు ఆర్థిక, ఆరోగ్యపరమైన అంశాలపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులకు విశేష స్పందన లభిస్తుంది .హెచ్.బీ కాలనీలోని విఎంసీ కళ్యాణ మండపంలో 42 వ డివిజన్ సమాఖ్య మహిళలకు రెండో రోజు నిర్వహించిన వర్క్ షాప్ లో స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హౌసింగ్ డీ ఈ విజయ బాబు,ఒమేగా అను మై బేబీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక, పిళ్ళైయార్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ సత్య ప్రశాంత్,సి ఎల్ టి ఎస్ సమత, 42 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బెన్నాబత్తుల సోమేశ్వరరావు, 42 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పత్తి నాగేశ్వరరావు,42 వ డివిజన్ జనసేన అధ్యక్షురాలు తిరుపతి అనూష ,ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళలకు ఆరోగ్యపరమైన, నైపుణ్యాభివృద్ధి పరమైన అంశాలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను గురించి తెలియజేశారు.స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఆర్థికపరమైన, ఆరోగ్య నైపుణ్య అభివృద్ధి , సొంత ఇంటి స్థలాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. హౌసింగ్ డి ఈ విజయ బాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హులైన లబ్ధి దారులకు గృహ రుణాలు, నిర్మాణానికి ఆర్థిక సహాయం , రుణం పై వడ్డీ రాయితీలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఓమేగా అను మై బేబీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక మహిళలు ఎదుర్కొంటున్న పలు అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు..ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది రియాజ్ సుల్తానా , మోహనలక్ష్మి,సీ ఓ రాణి, ఆర్పీలు ,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు..

## చెకు ముకి పోటీల్లో హనుమాన్ జంక్షన్ విద్యార్థులు ముందంజ



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 25(వార్తాప్రభ)**జనవిజ్ఞాన వేదిక మచిలీపట్నం లో నిర్వహించిన చెకుముకి కృష్ణాజిల్లా స్థాయి పోటీ పరీక్షల్లో హనుమాన్ జంక్షన్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రధమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పరీక్షలకు ఎంపికయ్యారు. వీరికి పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సుంకర సుభాష్ చంద్రబోస్,పాఠశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి జన విజ్ఞాన వేదిక మండల గౌరవాధ్యక్షులు వీరమాచినేని సత్య ప్రసాద్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తేవి శ్రీనివాస్ విజేతలైన విద్యార్థులు పి. వాసవి శిరీష , సిహెచ్ శివలీల దేవి, ఏ. సంజన, రామకృష్ణ లకు అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాలు అందించారు.విద్యార్థులు మరిన్ని పోటీ పరీక్షల్లో పాల్గొని విజేతలై పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణ తో ప్రయత్నిస్తే విజయం సాధిస్తారని అన్నారు. ఈ విషయం లో విద్యార్థులను ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయలకు పలువురు అభినందనలు తెలిపారు.

## అఖిలపక్ష సమావేశానికి రంగం సిద్ధం



**విస్సన్నపేట నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధి విషయమై 28వ తేదీన అఖిలపక్ష సమావేశం జరగనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది. టిడిపి బిజెపి జనసేన వైసిపి సిపిఎం సిపిఐ తదితర తదితర పార్టీల నాయకులతో పాటు గ్రామ పార్టీ పెద్దలు పూర్వ విద్యార్థులు పాల్గొనట్లు తెలుస్తోంది.

## సేవ చేయడంలో ఎప్పుడూ ముందుంటాం.

***నితిన్ వీరయ్య చౌదరి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు***



**నూజివీడు, నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నితిన్ వీరయ్య చౌదరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూజివీడు బాయ్స్ హై స్కూల్ లో ఉన్న మండల పరిషత్ ఫౌండేషన్ స్కూల్ నందు పిల్లలకు ఆరోగ్యవంతంగా ఉండడానికి వాటర్ బాటిల్స్ ను మరియు స్వీట్లను పంచిన నిర్వాహకులు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ బాటిల్స్ లో మంచినీళ్లు తాగడం వల్ల వచ్చే అనారోగ్యాల గురించి ఉపాధ్యాయులు వివరించి ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ బాటిల్స్ లో తాగడానికి విడిచి పెట్టాలని కోరారు. నితిన్ వీరయ్య చౌదరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎవరైనా పిల్లలు చదువుకోలేక ఇబ్బంది పడితే వారికి ఎంతైనా తమ చారిటబుల్ ట్రస్ట్ నుంచి చదివిస్తామని సదరు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు వేగే విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం నితిన్ వీరయ్య చౌదరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొట్లూరి అశోక్ ఆధ్వర్యంలో వేగే విజయలక్ష్మి,పొట్లూరి ఇందిరాగాంధీ ఎంఈఓ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గన్నవరం జనసైనికులకు అండగా ఉంటా: ఏపీ

**రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్**



**విజయవాడ రూరల్, నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రామవరప్పాడు గ్రామ జనసేన పార్టీ నాయకులు వంగూరు గిరిధర్ నాయుడు గత సంవత్సరం నుండి ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ %ḍa% గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు గరికిపాటి శివ శంకర్, స్థానిక జనసేన నాయకులతో కలిసి 20,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఆపదల్లో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే దిశగా తమ వంతు కృషి చేస్తామన్నారు. జనసేన సైనికులకు నాయకులకు కార్యకర్తలకి కచ్చితంగా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి నాని, కొండూరు శ్రీహరి కృష్ణ, చిలుకూరి ఆంజనేయులు, కాట్రగడ్డ రాంబాబు, ఉద్దగిరి సతీశ్ కుమార్ శ్రీ భీమిశెట్టి రవి, సుంకర కోటేశ్వరరావు (బాబు టైలర్ అడకా రాజేష్, నిమ్మాల యుగేష్, చిలుకూరి బ్రదర్స్ (సీతారావమ్మ,శివ శంకర్, శివ నాగరాజు, శివరాం ప్రసాద్), దాకరపు మునిరాజ్, బల్లెం శివరామ కృష్ణ, బండి బ్రదర్స్ (సురేష్, రమేష్), సవలం గాంధీ, సుంకర బ్రదర్స్ (వెంకటరావు, వెంకట శివరావ్), మారుబోయిన బ్రదర్స్ (దినేష్, సంజయ్) సింహాద్రి వెంకటేశ్వర రావు, జనార్ధన రావు (పంతులు), వంగూరు రామయ్య, యర్రంశెట్టి సుబ్రమణ్యం గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## అన్నదాతలు రైతన్నా...మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**● కెవికె శాస్త్రవేత్త డా. పి.ఎన్.శివప్రసాద్ ● రైతన్న మీకోసం కార్యక్రమంలో పంచ సూత్రాల అమలుపై రైతులకు అవగాహన**



**మైలవరం నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):**అన్నదాతలు రైతన్నా...మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలనికె వి కె శాస్త్రవేత్త డా.పి.ఎన్.శివప్రసాద్ పేర్కొన్నారు.రైతన్న...మీకోసం కార్యక్రమంలో భాగంగా పంచ సూత్రాల అమలుపై మండల కేంద్రమైన మైలవరం గ్రామంలో మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.శ్రీనివాసరావు మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి,మైలవరం నియోజక వర్గ తెలుగుదేశం యువ అధ్యక్షులు లంక లితీష్, మైలవరం సొసైటీ చైర్మన్ కరెడ్ల వెంకట నారాయణ, మైలవరం మండల పార్టీ ప్రెసిడెంట్ గోపాలస్వామి ,మైలవరం టౌన్ పార్టీ ప్రెసిడెంట్ కరిముల్లా , మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పి.ఎన్.శివప్రసాద్ రైతన్నా..మీ కోసం కార్యక్రమం అమలు లక్ష్యాలను అధికారులు వివరించారు.ఏడిఏ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతన్నా-మీకోసం కార్యక్రమం అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈ నెల 24నుంచి 1 29వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం పంచ సూత్రాలు అయిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం మద్దతు గురించి ప్రజా ప్రతినిధులతో, అధికార టీడీపీ నాయకులతో కలిసి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుపతి రావు,మద్దినేని శ్రీనివాసరావు, బాలకృష్ణ, మైలవరం ఏఏఏ, రైతులు పాల్గొన్నారు.

## మా సహనానికి సవాళ్లు విసరొద్దు.... మీ మీ జీవనాన్ని కోల్పోవద్దు

**విసుగెత్తిన ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక అస్త్రం**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మా సహనానికి సవాళ్ళు విసరొద్దు మీ మీ జీవనాన్ని కోల్పోవద్ద ని వన్ ట్రాఫిక్ పోలీసులు హకార్చు కి హెచ్చరిక అస్త్రం వదిలారు. ఇప్పటికే ఎన్నోసార్లు మంచిగా హితబోధలా పదే పదే ట్రాఫిక్ సమస్యల గురించి పూర్తిగా వివరించినా పాతబస్తీలో హకార్చు వాలకం లో మార్పులు రావడంలేదు. దాంతో సహనం కోల్పోయిన పోలీసులు మంగళవారం మరోసారి పాతబస్తీలో ట్రాఫిక్ నియంత్రణ, హకార్చు నియంత్రణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యల నియంత్రణ చర్యలకే సవాలు గా మారిన హకార్చు కి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల ప్రకారం, ట్రాఫిక్ డిసిపి షేక్ షరీన్ బేగం ఆదేశాల మేరకు వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు సూచన ప్రకారం మంగళవారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వన్ టౌన్ శివాలయం వీధిలో ట్రాఫిక్ కి, పాదచారులకి అంతరాయం కలిగిస్తున్న వివిధ రకాలైన దుకాణదారుల వివిధ రకాలైన వస్తువులు తొలగించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతిసారి డ్రైవ్ చేస్తున్నప్పటికీ మీలో ఎటువంటి మార్పు రావడంలేదని ఈసారి కఠిన చర్యలు తీసుకుంటామని, పాదచారులకు, ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం కలిగించరాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ సి ఐ ఉమామహేశ్వర , ట్రాఫిక్ ఎస్ ఐ బి శ్రీధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన షష్ఠి కళ్యాణ మహోత్సవాలు.

***పెండ్లి కుమారుడైన సుబ్రహ్మణ్యేశ్వరుడు.***
***పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్ దంపతులు.***



**మోపిదేవి: అవనిగడ్డ: నవంబర్ 25(వార్తాప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవిగ్రామంలో కొలువై భక్తులచే విశేష పూజలు అందుకుంటున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో షష్ఠి కళ్యాణ మహోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభియ్యాయి.బ్రహ్మశ్రీ కొమ్మూరి ఫణి కుమార్ శర్మ, ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ, ఘనాపాటి నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ, ముఖ్య అర్చక బుద్ధు సతీష్ శర్మ లతో పాటు పలువురు పండితుల వేద మంత్రాల నడుమ స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, విజయలక్ష్మి దంపతులు, ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు లు పట్టు వస్త్రాలను స్వామి, అమ్మవార్లకు సమర్పించారు.మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజుల పాటు త్రయాహ్నిక దీక్షా పూర్వకముగా షష్ఠి కళ్యాణ మహోత్సవములు జరగనున్నాయి. ఉత్సవాల్లో తొలి రోజైన మంగళవారం ఉదయం 11 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని శాస్త్రోక్తంగా "పెండ్లి కుమారుని" చేశారు.యాగశాల ప్రవేశము, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, ఋత్విగ్వరణ, అంకురారోపణ, వాస్తుపూజ, బలిహరణ. నీరాజన మంత్ర పుష్పము తదితర వైదిక కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.లిలినేడు స్వామివారి కళ్యాణ మహోత్సవం.మార్గశిర శుద్ధ షష్ఠి బుధవారం ఉదయం 6 గంటలకు ప్రాతః కాలార్చనలు, గోపూజ, నిత్యహోమము, బలిహరణ అనంతరం ఉదయం 11 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవము జరుపనున్నారు .సాయంత్రం 6 గంటలకు: మయూర వాహనం పై శ్రీ స్వామి వారి గ్రామోత్సవము ఆలయం వద్ద నుంచి రావివారిపాలెం గ్రామము వరకు నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.స్వామివారి షష్ఠి కళ్యాణోత్సవంలో పాల్గొంటే గ్రహ బాధలు తొలగుతాయని భక్తుల విశ్వాసం.



## పీయమ్ శ్రీ గైడ్ టీచర్ అడ్వాన్స్ ట్రైనింగు ప్రారంభం.




**మచిలీపట్నం నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు మేరకు పీ యమ్ శ్రీ గైడ్ టీచర్ అడ్వాన్స్ ట్రైనింగునుస్కౌట్ అండ్ గైడ్స్ ట్రైనింగ్ సెంటర్, మచిలీపట్నం నందు నిన్న సోమవారం నుండి ప్రారంభం అయ్యి 30-11-2025 వరకు జరుగుతాయి అని, 40 మంది టీచర్స్ అడ్వాన్స్ ట్రైనింగ్ అవుతున్నారని డిస్ట్రిక్ట్ కమీషనర్ రజియాబేగమ్ తెలిపారు. ట్రైనింగ్ రెండవ రోజున ముఖ్య అతిథిగా మచిలీపట్నం రాంజి హైస్కూలు ప్రధానోపాధ్యాయిని, పెడన ఎమ్ ఈ ఓ సలోమి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవా దృక్పథం పాఠశాల దశలోనే పాదుకొనేట్టుగా మీరంతా ఉత్సాహంగా యూనిట్ ను నడుపుతూ విద్యార్థుల భావి జీవితానికి క్రమశిక్షణను పునాదిగా వేయాలని కోరారు. రిటైర్డ్ డివైఒ, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కమిషనర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా మిగతా టీచర్స్ కంటే గైడ్ టీచర్స్ కి ప్రత్యేకత ఉంది.అది సేవా దృక్పథం. కిరణ్ బేడీని, ఇందిరాగాంధీ వంటి వారిని ఆదర్శంగా తీసుకుని పని చేశానని చెప్పారు.సుభాషిణి, ఎ యల్ టి పాటలు, యాక్టివిటీస్ చేయించారు. తాను విజయలక్ష్మి ని రోల్ మోడల్ గా తీసుకోవడం వలననే స్కౌట్ అండ్ గైడ్స్ పట్ల అంకితభావం ఏర్పడింది అన్నారు. జిల్లా సెక్రటరీ లలిత్ మోహన్, భాస్కర్, లక్ష్మీ దమయంతి ట్రైనింగ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## బ్రాహ్మణులను కించపరిచే వారిపై చర్యలు తీసుకోవాలి



**నందిగామ నవంబర్ 25 (వార్త ప్రభ):**బ్రాహ్మణులను కించపరుస్తూ సమాజంలో పేరు కోసం అని ఒక కులాన్ని టార్గెట్ చేస్తున్నటువంటి వ్యక్తులను శిక్షించి బ్రాహ్మణ కులాన్ని సంరక్షించాలని కోరుతూ గాయత్రి బ్రాహ్మణ సంఘం నందిగామ వారి ఆధ్వర్యంలో మంగళవారం రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణకు బ్రాహ్మణ సంఘం నాయకులు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినిమాలలో, యూట్యూబ్లలో,ఫేస్బుక్లలో బ్రాహ్మణులను కించపరుస్తూ సొమ్ము చేసుకుంటున్నటువంటి వారు ఇటువంటి చర్యల ద్వారా సమాజాన్ని విడగొట్టడం మంచిది కాదన్నారు.ఈ కార్యక్రమంలో కేదార్నాథ్ శర్మ ,లాయర్ రంగా,వాచస్పతి,జగన్నాథ్ శర్మ ,అయ్యదేవర వీరప్ప, నందిరాజు ప్రకాష్ రాజా, హనుమంతరావు,నందిరాజు కల్పన,మీసేవ రామాచారి, వారణాసి రవి,సుబ్రహ్మణ్యం, అన్నవరపు నరసింహం, వారణాసి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యకాంతం జ్ఞాపకార్థం.. వంద మందికి అన్నదాన సేవ



**సామర్లకోట రూరల్, నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేట్లపాలెం గ్రామంగ్రామంలో అందరికీ సానుభూతి,సేవాభావం కలిగిన మహిళగా పేరుగాంచిన కొమ్మన బోయిన (సత్తిరాజు) సూర్యకాంతం జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు చేపట్టిన సేవా కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది.సూర్యకాంతం మధుర జ్ఞాపకాలను సజీవంగా నిలబెట్టేందుకు ఆమె కుమారులు తాతారావు,అప్పలరాజు,శంకర్రావు, రాజబాబు, కోడళ్ళు, కుమార్తె, అల్లుళ్లు, మనవాళ్లు సమిష్టిగా ముందుకు వచ్చి సామాజిక సేవలో భాగంగా అన్నదానాన్ని నిర్వహించారు.కాకినాడ జిల్లా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు వందమందికి అన్నదానం చేయగా, రోగులు%-%వారి సహచరులు ఈ సేవను ప్రశంసించారు.హాస్పిటల్ సిబ్బంది కూడా కుటుంబ సభ్యుల సేవా భావాన్ని అభినందించారు.కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా అమ్మ సూర్యకాంతం అందరికీ అండగా, ఆప్యాయంగా ఉండేవారు.ఆమె సేవాస్ఫూర్తినే మా మార్గదర్శకంగా తీసుకుని ప్రతి ఏడాది ఆమె జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటాం అని తెలిపారు.ప్రాంత ప్రజలు సూర్యకాంతం కుటుంబం నిర్వహించిన సేవాయజ్ఞాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు ఇతరులకూ ఆదర్శంగా నిలుస్తాయని వ్యాఖ్యానించారు.

## 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 25(వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రతి మంగళవారం నిర్వహించే అన్నసమారాధన కార్యక్రమంలో భాగంగా సుమారు 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా ఏలూరు కు చెందిన కాలే శ్రీనివాస కుమార్ శివ జ్యోతి దంపతులు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి .తారకేశ్వరావు చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు,ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొని సేవలు అందించారు.

# అన్నవరంలో ఘనంగా వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవం.



**నూజివీడు నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):** వ్యాయామ ఉపాధ్యాయల దినోత్సవం సందర్భంగా అన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్ చార్జి ప్రధానో పాధ్యాయుడు పి రవీంద్ర మాట్లాడుతూ 1884 నవంబర్ 25 న హ్యారీ క్రోబక్ జన్మదినోత్సవము సంధర్భముగా వ్యాయామ ఉపాధ్యాయల దినోత్సవము జరుపుకుంటామని తెలిపారు. ఈ రోజు విద్యార్థినీ విద్యార్ధులకు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయలకు 100 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్ ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు నిర్వహించిన సబ్ జూనియర్ బాలుర పరుగు పోటీల్లో దుష్యంత్ ప్రధమ బహుమతి, నాగేశ్వర రావు ద్వితీయ బహుమతి, మనోజ్ తృతీయ బహుమతి సాధించగాబాలికల విభాగంలో మోక్షిత ప్రధమ బహుమతి, ధనశ్రీ ద్వితీయ బహుమతి, తేజశ్వరి తృతీయ బహుమతి సాధించినట్లు తెలిపారు.జూనియర్ బాలుర పరుగు పందెంలో బాలరాజు ప్రధమ బహుమతి, అభి రామ్ ద్వితీయ బహుమతి, శివ తృతీయ బహుమతి.జూనియర్ బాలికల పరుగు పందెంలో మౌనిక ప్రధమ బహుమతి, అక్షర ద్వితీయ బహుమతి, చైతన్య లక్ష్మి తృతీయ బహుమతి.సీనియర్ బాలుర షాట్ పుట్ విభాగంలో యశ్వంత్ ప్రధమ బహుమతి, సూర్య ద్వితీయ బహుమతి, నరేష్ త్రుతీయ బహుమతి.సీనియర్ బాలికల షాట్ పుట్ లో మౌనిక ప్రధమ బహుమతి, వరలక్షి ద్వితీయ బహుమతి, ఐశ్వర్య త్రుతీయ బహుమతి సాధించారన్నారు.మెన్ టీచర్స్ షాట్ పుట్ విభాగంలో నాగరాజు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రధమ బహుమతి, నాగేంద్రరావు గణిత ఉపాధ్యాయులు ద్వితీయ బహుమతి, వి.వి.యస్.వి.ప్రసాద్ సెకెండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు తృతీయ బహుమతి సాధించినట్లు తెలిపారు.ఉమెన్ టీచర్స్ షాట్ పుట్ లో జాస్మిన్ హిందీ టీచర్ ప్రధమ బహుమతి, ఫిలో మిన ఇంగ్లీషుటీచర్ ద్వితీయ బహుమతి, మంగలక్ష్మీ తెలుగు టీచర్ త్రుతీయ బహుమతి,కన్సులేషన్ బహుమతి కృష్ణ కుమారి సెకండ్ గ్రేడ్ టీచర్ విజయం సాధించారు. పోటీల్లో పాల్గొని విజయం సాధించిన వారికి బహుమతులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయలు పాల్గొన్నారు.విశ్రాంత నూజివీడు ఉప విద్యాశాఖాధికారి సి. వి.ల్. నర సింహా రావు చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగినది. బహుమతులన్నీ వి.వి.యస్.వి. ప్రసాద్ గారు స్పాన్సర్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయలు పాల్గొన్నారు. అనంతరం స్టాఫ్ సెక్రటరి విబి రాజేంద్ర ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

# ముసునూరు మండలంలో దొంగల హల్చల్...



**నూజివీడు, నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముసునూరు మండలంలో దొంగల హల్చల్ రెండుచోట్ల చోరీ చేసిన వైనం. గత రాత్రి మండలంలోని వలసపల్లి గ్రామంలో ఒక వ్యక్తి ఇల్లు అద్దెకు తీసుకొని ఇంటి యజమాని బండారుపల్లి జయలక్ష్మి కి తీర్థంలో మత్తుమందు కలిపి ఇచ్చి రెండు పేటల ఎనిమిది కాసుల బంగారు గొలుసు అపహరించి పరారయ్యాడు .అక్కిరెడ్డిగూడెం గ్రామంలో పాస్టర్ సుందర్ సింగ్ ఇంట్లో అందరూ గత రాత్రి చర్చికి వెళ్లిన సమయంలో 15 కాసుల బంగారం 60,000 నగదు చోరీ చేసి పరారైన అదంతా గూడు.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రెండు నేరాలు ఒక వ్యక్తి చేశాడా లేక వేరు వేరు వ్యక్తులు చేశారా అన్నదానిపై దర్యాప్తు చేస్తూ సమీపంలోని సిసి ఫుటేజ్లు పరిశీలిస్తూ,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డాగ్స్క్వాడ్ తో కూడా విచారణ చేపట్టారు.

# వైద్య,ఆరోగ్య చేనేత,జౌళి శాఖల అధికారులతో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సమీక్ష



**కాకినాడ, నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డిసెంబర్ 1 నుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో జిల్లా లో పలు కీలక శాఖల అభివృద్ధికి సంబంధించి నిధులు మంజూరు, కొత్త ప్రాజెక్టుల కోసం పార్లమెంట్ లో జిల్లా వాణిని బలంగా వినిపించేందుకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సమాయత్తమవుతున్నారు. ఇందుకోసం కాకినాడ క్యాంపు కార్యాలయంలో జిల్లాలో పలు శాఖల అధికారులతో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించి, అధికారుల నుండి సమాచారాన్ని సేకరిస్తున్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, చేనేత, జౌళి శాఖల ఉన్నతాధికారులతో విడివిడిగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. తొలుత జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి జిల్లాలో ఆసుపత్రులు అభివృద్ధి, మౌలిక సౌకర్యాల కల్పన, కొత్త ఆసుపత్రుల నిర్మాణం, కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు, అనంతరం చేనేత, జౌళి శాఖ అధికారులతో సమీక్షించి జిల్లాలో చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లాలో ఉన్న 23 వీవర్స్ సొసైటీలను మరింత బలోపేతం చేయడంతో పాటు, చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 4000 మంది కార్మికుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చర్చించి, కేంద్రం నుండి మరిన్ని నిధులు సాధించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరసింహ నాయక్, జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి బి. తవిట నాయుడు,డిఓ రవికుమార్, ఏవో లు రాంబాబు, చేతన్, రాష్ట్ర పద్మశాలి డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ గూటికి చేరిన వైసీపీ నాయకులు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం.



**రామచంద్రపురం, నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె.గంగవరం మండలంలో వైఎస్ఆర్సిపి కి పెద్ద షాక్ తగిలింది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని మంత్రి సుభాష్ తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దివాళ తీసింది అని, ఆ నష్టాలను పూరించి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో రాజీ పడకుండా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. పార్టీలో చేరిన వారంతా క్రమశిక్షణ, ఐకమత్యంతో మిగిలిన నాయకులను కలుపుకొని ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, గరికపాటి సూర్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



**వైసీపీ ఇన్చార్జి వైఖరి తోనే రాజీనామా**

**సీఎం చంద్రబాబు విజన్, మంత్రి సుభాష్ పనితీరు బాగా నచ్చింది**

రామచంద్రపురం నియోజవర్గం వైసీపీ ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ అవలంబిస్తున్న వైఖరి, ఒంటెద్దు పోకడలను సహించలేక పార్టీకు రాజీనామా చేసి మంత్రి సుభాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు కె గంగవరం మండల, రామచంద్రపురం నాయకులు వెల్లడించారు. వైసీపీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సరైన గుర్తింపు, గౌరవం లేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పనితీరు తమను ఆకట్టుకున్నాయని ఇకనుంచి మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో కుడుపూరు గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు, గుడిగండ్ల గ్రామ సర్పంచ్ పిల్లి దొరబాబు, తాళ్లపూడి, పేకేరు ఎంపీటీసీ కోట రామకృష్ణ, కూళ్ల ఎంపీటీసీ పిల్లి దుర్గాప్రసాద్, గంగవరం మండలం వైఎస్ఆర్సిపి యువజన సంఘం అధ్యక్షులు జుత్తుక శ్రీనివాస నాగేంద్రప్రసాద్, పేకేరు నుంచి చిట్టూరి శ్రీనివాస్, రామచంద్రపురం 20 వార్డు నాయకుడు సూరంపూడి సుబ్రహ్మణ్యం తదితరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కైకలూరు వైసీపీ కోటి సంతకాలు



**కైకలూరు నవంబర్ 25 (వార్తా ప్రభ)** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే నిర్ణయానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం రచ్చబండ" కార్యక్రమం కైకలూరులో ఘనంగా నిర్వహించారు. కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాంబాబు (రాము) ఆధ్వర్యంలో కోరుకొల్లు రోడ్డుకూడలి, రైల్వే స్టేషన్ రోడ్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది.సాధారణ ప్రజలు, యువత, ఉద్యోగులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ సంతకాలకు స్వచ్ఛందంగా ముందుకు రావడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజల్లో ప్రభుత్వ నిర్ణయంపై పెరుగుతున్న వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది.ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ పార్టీ అధ్యక్షులు సమయం ఆంజనేయులు (అంజి), మండల పార్టీ ఉపాధ్యక్షులు పెంటా అనిల్ కుమార్, జిల్లా ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగ అధ్యక్షులు యెనుగుల వేణుగోపాల రావు, రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి ఎండి. గాలిబ్ బాబు, దండే రవి ప్రకాశ్, గెద్దం శ్యామల రావు, జిల్లా ఆర్టీఐ విభాగ కార్యదర్శి బుర్ల కిరణ్, జిల్లా బూత్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పంజా నాగు, మడక శ్రీను, మండల బీసీ విభాగ అధ్యక్షులు మారగాని రంగారావు (బద్రి), మండల పార్టీ ట్రెజరర్ కరేటి రాంబాబు, వైబిఎం సాంబ, సుంకర శివ, ఈతకోట శ్రీను, బోను ప్రకాష్, అబ్దుల్ అలీమ్ మరియు పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని వైసీపీ నాయకులు స్పష్టం చేశారు.

# టీ ఎమ్ హెచ్ ఎస్ లో డ్రగ్ ఆరోగ్యం పై ప్రభావం పై వ్యాసరచన పోటీలు




**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ చిట్టినగర్ లోని టేనర్ మెమోరియల్ హైస్కూలు (టి ఎమ్ హెచ్ ఎస్) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు "డ్రగ్స్ – ఆరోగ్యంపై ప్రభావం" అనే అంశంపై మంగళవారం వ్యాసరచన పోటీలను నిర్వహిఒచారు.ఈ కార్యక్రమములో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ సి హెచ్ సాయిబాబు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని, ప్రస్తుతం గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, కొకైన్, చెర్రస్ తదితర మాదకద్రవ్యాలకు బానిసలై, కొంత మంది యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని క్షణ కాలం సంతోషం కోసం విద్యార్థులు నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు. వాటిని వాడే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దుష్ప్రభావాలు చూపుతాయని వివరించారు. శరీరంలో ప్రధాన అవయవాలైన గుండె, మెదడు, లివర్, ఊపిరితిత్తుల పని తీరు మందగించే ప్రమాదం ఉందని తెలిపారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం 1972 ఈగల్ పోలీసు శాఖకు అందించాలని కోరారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ డి ఏ శ్యామియేల్ మాట్లాడుతూ "డ్రగ్స్ – ఆరోగ్యంపై ప్రభావం" అనే అంశంపై వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులను వారు అభినందించారు.అలాగే వారి చేతులమీదుగా మొదటి బహుమతి విజేత ఆ గాయత్రి, రొండోవ బహుమతి విజేత నందిని, మూడోవ బహుమతి విజేత కె షరాన్ రాజ్ గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి-డా.లకిరెడ్డి హనిమిరెడ్డి

## *యల్.బి.ఆర్.సి.ఈ లో ఉచిత హెల్త్ క్యాంపు*





**మైలవరం:నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలనీ,ఏ మాత్రం అశ్రద్ధ చేయకూడదని స్థానిక డా.లకిరెడ్డి హనిమిరెడ్డి వెల్లడించారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్,ఐసీసీ మరియు యాక్సిస్ బ్యాంక్ (ఇబ్రహీంపట్నం బ్రాంచ్) సౌజన్యంతో మంగళవారం ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కళాశాల హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి, డా.లకిరెడ్డి హనిమిరెడ్డి,కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి లచే కలిసి ప్రారంభించారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి బి.పి, సుగర్, కిడ్నీ, హార్ట్ (పెద్దేశ్వర హెల్త్ కేర్ సెంటర్), అంకాలజి ( హెచ్ సి జి కాన్సర్ సెంటర్ ), న్యూరాలజి (అనిల్ న్యూరో ట్రామా సెంటర్) , ఆర్థోపెడిక్ (కామినేని హాస్పిటల్), సంధ్య ఐ కేర్ కంటి ఆసుపత్రి వారిచే సంబందిత పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా.లకిరెడ్డి హనిమి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ,మనకి ఆరోగ్యపరంగా ఏదయినా సమస్య తలెత్తినపుడే కాకుండా ముందుగానే ఆరోగ్యానికి సంబంధించి తరచుగా అందర్నీ వేధిస్తున్న బి. పి, సుగర్, కిడ్నీ, హార్ట్ సమస్యలకు చెందిన పరీక్షలు చేయించుకొని తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ దినచర్యలో ఎక్సరసైజ్ ,యోగా, వాకింగ్ లాంటి అలవాట్లను అలవర్చుకుని ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకొంటూ రోజుకు 7నుండి 8 గంటల నిద్రను అలవర్చుకొంటే మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోగలమని తెలిపారు.కళాశాల హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆరోగ్య పరం గా వివిధ రకాల క్యాంపు లను ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ద్వారా నిర్వహిస్తున్నామని, ఇలాంటి కార్యక్రమాలు వారికి ఆరోగ్య రక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించటానికి సహకరించిన యాక్సిస్ బ్యాంక్ వారికి , వివిధ సేవలందించిన హాస్పిటల్స్ యాజమాన్యానికి మరియు వారి సిబ్బందికి కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి , ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, ఎన్ .ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్, ఐసీసీ ప్రిసైడింగ్ ఆఫీసర్ డా.ఓ .రమాదేవి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైనేజీ పై ఉన్న ఆక్రమణలు తొలగింపు

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు వర్షపునీరు రోడ్డుపైన నిలవ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థ లో ఎటువంటి లోపాలు లేకుండా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, న్యూ బ్రిడ్జ్ వద్ద సర్వీస్ రోడ్లో గల డ్రైనేజ్ పై ఉన్న ఆక్రమణలను, కృష్ణలంకలో ఉన్న అనధికార కట్టడాలను పట్టణ ప్రణాళిక సిబ్బంది తొలగించారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ నగర పరిధి లో గల డ్రైనేజ్ పైనున్న ఆక్రమణలు, అనధికార కట్టడాలు తొలగిస్తున్నామని, ప్రత్యేకంగా వర్షపు నీరు రోడ్డుపైన నిల్వ ఉండకుండా డ్రైనేజ్ వ్యవస్థలో ఎటువంటి లోపాలు లేకుండా తీసుకుంటున్న చర్యలు లో భాగంగా డ్రైనేజ్ పై ఆక్రమణలను తొలగిస్తున్నామని అన్నారు. కావున ప్రజలు దీన్ని గమనించాలని, అనుమతి లేనిదే భవనాలు నిర్మించరాదని, ఆగస్టు 31, 2025 కల్లా ఏమైనా అనధికార భవనాలు నిర్మించినచో వెంటనే బిల్డింగ్ పినలైజేషన్ స్కీం ద్వారా దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# గన్నవరం డిపోకు శ్రీ హాస్పిటల్ వారిచే ప్రథమ చికిత్స కిట్లు వితరణ



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 25(వార్తాప్రభ)**గన్నవరం అర్ టి సి డిపోలోని డ్యూటీలో ఉన్న ప్రతి కండక్టర్ వద్ద ఉండే విధంగా ప్రతి బస్సులో ఉండే విధంగా ప్రధమ చికిత్స మందుల ఫస్ట్ ఎయిడ్ కిట్లని హనుమాన్ జంక్షన్ బస్ స్టేషన్ ఇన్ గేట్ ఎదురుగా ఉన్న శ్రీ హాస్పిటల్ డాక్టర్ ఉదయగిరి సాగర్ 150 ప్రధమ చికిత్స కిట్లను ఏపీఎస్ఆర్టీసీ గన్నవరం డిపో మేనేజర్ శివాజీ కి మంగళవారం అందజేశారు. ఈ కిట్లు లో ప్రథమ చికిత్స కు అవసరమైన బ్యాండేజ్ లు,బర్నాల అయింట్మెంట్, డెట్టాల్ బాటిల్, బ్లేడ్ , ప్లాస్టర్ మొదలైన 9 ఐటమ్స్ ను కిట్ గా చేసి అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉదయగిరి సాగర్ కి డిపో మేనేజర్, బస్ స్టేషన్ కంట్రోలర్ లు , ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో సూపర్వైజర్ వాసు , విశ్రాంత ఉద్యోగులు సుబ్రహ్మణ్యం,నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# మహిళల మీద హింసను అరికట్టండి మహాప్రభో..

## పట్టణంలో ర్యాలీ నిర్వహించిన స్త్రీ మూర్తులు



**పెడన నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళల మీద అత్యాచారాలు అరికట్టాలని స్త్రీ మూర్తులు డిమాండ్ చేస్తున్నారు. అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినోత్సవం సందర్బంగా మంగళవారం నాడు పెడన పట్టణంలోని మండలపరిషత్ కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ మండల శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎపీఎం శ్రీదేవి మాట్లాడుతూ అన్ని రంగాలలోనూ దూసుకుపోతున్న మహిళల మీద హింసాత్మక చర్యలు సరైనవి కావని అన్నారు. పురుషాధిక్య ప్రపంచంలో ప్రతిరోజు మహిళల మీద ఏదో ఒక చోట హింస అత్యాచారాలు లైంగిక వేధింపులు జరుగుతూనే ఉందన్నారు. మండల పరిషత్తు కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు జరిగిన ఈ ర్యాలీలో సీసీ లు డ్వాక్రా సంఘాల ప్రతినిధులు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# పొడి చెత్తకు కిరణా వస్తువులు...



**గుడ్లవల్లేరు:నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొడి చెత్త సేకరణ చేసి తమకు అందించే ప్రజలకు కిరాణా వస్తువులను అందించే కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని వేమవరం గ్రామ కార్యదర్శి నాగ మల్లేశ్వరరావు అన్నారు. ఈ పథకానికి సంబంధించిన స్వచ్ఛ రథం సోమవారం మండలంలోని వేమవరంలో పర్యటించింది. గ్రామంలోని ప్రజలందరూ తమ ఇళ్లలోని ప్లాస్టిక్, ఓల్డ్ బుక్స్, స్టీల్, కార్డ్ బోర్డు, అల్యూమినియం, ఐరన్, పేపర్ వంటి తమ పొడి చెత్త(డ్రై వేస్ట్) స్వచ్ఛ రథానికి అందజేశారు. ఆ పొడి చెత్తకు బదులుగా పప్పు, ఉప్పు, కారం, సబ్బు వంటి కిరాణా వస్తువులు పొందారు. తమకు సహకరించి ఊరిని శుభ్రంగా, పచ్చగా ఉంచేందుకు కషి చేస్తున్న గ్రామస్తులను కార్యదర్శి మల్లేశ్వరరావు అభినందించారు.

# ర్యాలీ నిర్వహించిన డ్వాక్రా అక్క చెల్లెమ్మలు



**విస్సన్నపేట నవంబరు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పలువురు అధికారులు డ్వాక్రా ఆడపడుచులు పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత మద్య నిషేధం, జెండర్ సమానత్వం తదితర నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఎం శోభన్ బాబు ఏపిఎం సురేష్ ఏపిఎం జమలయ్య మహిళా నాయకుల నాగమణి పాల్గొన్నారు.

# కొండపల్లి మున్సిపల్ ఇన్ చార్జి కమిషనర్ గా వెంకటరత్నం



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపల్ ఇన్ చార్జి కమిషనర్ గా వెంకటరత్నం నియమితుల య్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన ఇక్కడ మేనేజర్ గా పనిచేస్తున్నారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ బి.రమ్యకీర్తన రిలీవ్ అయ్యారు.

# రైతు క్షేమమే దేశ క్షేమంగా భావించే మహోన్నతమైన వ్యక్తి చంద్రబాబు...

## -టిడిపి అధ్యక్షులు చింతల సీతారామయ్య



**పెనుగంచిప్రోలు,నవంబర్ 25 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో " రైతన్న మీకోసం "కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతల సీతారామయ్య మాట్లాడుతూ అన్నదాతకు లాభసాటి వ్యవసాయం కోసం మన ముఖ్య మంత్రి ప్రకటించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు. అనే పంచ సూత్రాలపై అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు కూటమి సర్కార్ నిర్వహిస్తున్న 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం ప్రారంభించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతులు సుభిక్షంగా ఉండేలా ఎన్నో ప్రణాళికలు సృష్టించారని రైతు క్షేమమే దేశ క్షేమంగా భావించే మహోన్నతమైన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ డి ఏ భవాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తూన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పెనుగంచిప్రోలు సొసైటీ చైర్మన్ కర్ల వెంకట నారాయణ, మాజీ జడ్ పి టీ సి గజ్జి కృష్ణ మూర్తి, వెల్ది శ్రీనివాసరావు, గ్రామ టీడీపి పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్ , తెలుగు యువత నాయకులు మాదినేని వెంకటరావ్, బీసీ సెల్ నాయకులు కొలిపాక బ్రహ్మం,చుంచు రమేష్,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, నలపనేని కొండ, కర్ల నాగేశ్వరావు, కాకాని బ్రాహ్మం , నూతలపాటి కృష్ణ ముళ్లపాటి రాము,దేవరాశెట్టి రాంబాబు, చేని కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

# చాగంటి ప్రొడక్షన్స్ రిలీజ్

- సిస్టర్ రాణీ యదార్ధ గాథ.
- "థా పేస్ ఆఫ్ ద ఫేస్ లెస్" సినిమాకు విశేష ఆదరణ







**విజయవాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** నగరంలోని గాంధీనగర్ జయరాం థియేటర్ లో ప్రదర్శించబడుతున్న థా పేస్ ఆఫ్ ద ఫేస్ లెస్ సినిమా ప్రేక్షకులను విశేషంగా అలరిస్తోందని సినిమా అభిమానలు తెలిపారు. సెయింట్ అన్స్ నర్సింగ్ కాలేజి విద్యార్థులు, ప్రార్ధన మందిరాల ఫాదర్లు కలిసి మంగళవారం సినిమాను తిలకించారు. గిరిజన ప్రాంతాల్లో క్రిస్టియన్ మిషనరి సంస్థలు చేస్తున్న సేవలను సినిమాలో అద్భుతంగా చూపించారని వారు తెలిపారు. సిస్టర్ రాణీ యదార్ధ గాథను ద ఫేస్ ఆఫ్ ద ఫేస్లెస్ పేరిట తెరకిక్కించారని చెప్పారు. ఆమె జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రజలందరూ సంతోషంగా ప్రేమ,క్షమ,గుణం కలిగి జీవించాలని, ఆమె జీవిత చరిత్ర ద్వారా ఇది తెలుస్తోందని చెప్పారు. ఈ సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్ యజమానికి డిస్ట్రిబ్యూటర్ వారికి ఫాదర్లు సిస్టర్స్, కృతజ్ఞతలు తెలిపారు. ప్రదర్శనలో భాగంగా కృష్ణా జిల్లా, ఉభయ గోదావరి జిల్లాల్లో ప్రేక్షకుల కోసం ఉదయం ఆట మరియు సాయంత్రం ఆట మాత్రమే ప్రదర్శిస్తున్నామని మురళీధర్, శాంతయ్య లు తెలిపారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్లు (ఈవీఎం), వీవీప్యాట్ల గోదాముకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని.. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగంగా విజయవాడ గ్రామీణం, గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని సూచించినట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

# బీపీటీ ధాన్యం కొనుగోలుపై వదంతులు నమ్మవద్దు

## -రైతులకు స్పష్టం చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.





**మోపిదేవి/అవనిగడ్డ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** బీపీటీ ధాన్యం కొనట్లేదనే వదంతులు నమ్మవద్దని, నియోజకవర్గంలో ఇప్పటికి 513 మెట్రిక్ టన్నుల బీపీటీ ధాన్యం కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం మోపిదేవి మండలం రావివారిపాలెం, వెంకటాపురం, పెద్దకళ్లేపల్లి గ్రామాల్లో రైతులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కలిశారు. రావివారిపాలెంలో రైస్ మిల్లు సందర్శించి, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు గురించి వారితో మాట్లాడారు. బీపీటీ ధాన్యం సక్రమంగా కొనుగోలు చేస్తున్నట్లు రైతులు, మిల్లర్ తెలిపారు. మిల్లులో డ్రయ్యర్ల సౌకర్యం, ముఠా సౌకర్యం పరిశీలించిన ఎమ్మెల్యే రైతులకు మేలు చేసేలా సాధ్యమైనంత వేగంగా ధాన్యం కొనుగోలు చేయాలని మిల్లరుకు సూచించారు. వెంకటాపురంలో రైతు సేవా కేంద్రం వద్ద సిబ్బంది, రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పరిశీలించారు. రైతన్నా మీకోసం కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం పెద్దకళ్లేపల్లి దేవస్థానం వద్ద ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతులతో మాట్లాడి బీపీటీ బియ్యం కొనుగోలు అంశంలో వారి అపోహలు తొలగించి సందేహాలు నివృత్తి చేశారు. వీఆర్‌ఓ గ్రామంలో బీపీటీ ధాన్యం ఎంతమంది రైతుల దగ్గర ఉందనే జాబితా తయారు చేయాలని, వారందరి దగ్గర బీపీటీ ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి జాబితా తయారు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందికి సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేని గ్రామాల్లో ఉన్న గ్రామ సచివాలయాల సిబ్బందిని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 1,04,064 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటికే 1,037 మంది రైతుల నుంచి రూ.16.89 కోట్లు విలువైన 7,468 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.16.81 కోట్లు జమ చేసినట్లు వివరించారు. ఇందులో బీపీటీ ధాన్యం రూ.కోటి 23 లక్షలు విలువ కలిగిన 513 మెట్రిక్ టన్నుల ధాన్యం నియోజకవర్గంలో కొనుగోలు చేసినట్లు వివరించారు. జిల్లాలో రూ.5.80 కోట్లు విలువ కలిగిన 2,500 మెట్రిక్ టన్నుల బీపీటీ ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. బీపీటీ ధాన్యం గురించి ఎలాంటి వదంతులు రైతులు నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.హరనాథ్, ఏవో హెప్సిబా రాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో దారుణం..

- అతి కిరాతకంగా ప్రవర్తించిన ఆటో డ్రైవర్.



**మచిలీపట్నం,నవంబర్ 25 (వార్తాప్రభ) :** కాగిత కృష్ణవేణి అనే వృద్ధురాలు కాలెఖాన్ పేట, శివగంగ గుడి వద్ద నివాసం ఉంటుంది. భర్త కాగిత వెంకటరత్నం ఫ్లాట్ రిక్షా తొక్కుతూ జీవనం సాగిస్తూ ఉంటాడు. కృష్ణవేణి రాజా గారి సెంటర్ ఆర్ సి హెచ్ హొటల్ లో పనిచేస్తుంది. ప్రతిరోజు లాగానే తెల్లవారుజామున నాలుగు గంటలకు కాలెఖాన్ పేట వద్ద నుండి రాజా గారి సెంటర్ హొటల్ కి వెళ్ళడానికి ఆటో ఎక్కింది.... క్రూర మనస్తత్వం కలిగిన ఆటో డ్రైవర్ అతి కిరాతకమైన ఆలోచనతో వృద్ధురాలి మెడలో ఉన్న కాసులపేరీ కోసం అతి దారుణంగా ప్రవర్తించాడు. పనిపై ఆర్ సి హెచ్ హొటల్ కి ఆటోలో వెళ్తున్న వృద్ధురాలిని షార్ట్ కట్ లో వెళ్దాం అని చెప్పినా ఆటో డ్రైవర్ కాలే ఖాన్ పేట పాత బైపాస్ రోడ్డు లోకి తీసుకువెళ్లి రాడ్డుతో కిరాతకంగా ,విచక్షణ రహితంగా తలపై బాది మెడలో ఉన్న కాసులపేరీతో పరారయ్యాడు.... గాయాలతో పడి ఉన్న కృష్ణవేణి ను స్థానికులు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వృద్ధురాలికి ప్రభుత్వాసుపత్రి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఇనుకుదురుపేట పోలీసులు. ఆటో డ్రైవర్ కోసం సిసి ఫుటేజ్ ను పరిశీలించి గాలిస్తున్న పోలీసులు.

# ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ ప్రాజెక్ట్ లో రైతులకు బహుముఖ ప్రయోజనాలు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- అత్యాధునిక ఆక్వా సాగు వల్ల కలిగే ప్రయోజనాలపై నందివాడ మండల రైతాంగంతో సమావేశమైన ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** ఆక్వా రైతాంగానికి ప్రయోజనం చేకూరేలా సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ శిక్షణ నందివాడ మండలంలో ప్రారంభం కావడం సంతోషకరమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు. అత్యాధునిక ఆక్వా పద్ధతులపై రైతులకు శిక్షణ కల్పించేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ ప్రాజెక్ట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే నెక్స్ట్ ఆక్వా శిక్షణ పై నందివాడ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని నందివాడ, తుమ్మలపల్లి, వెన్ననపూడి గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే రాము, ఫిషరీస్ పాల్గొని నూతన పద్ధతుల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరిగిన సభల్లో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడారు. దేశంలోనే తొలిసారి ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ ప్రాజెక్ట్ లో నెక్స్ట్ ఆక్వా శిక్షణకు నందివాడ మండలంలోని అరిపురాల, రామాపురం, పుట్టగుంట, నందివాడ తుమ్మలపల్లి గ్రామాలు తొలి ఫేజ్ లో ఎంపిక అయ్యాయన్నారు. ఈ శిక్షణ ద్వారా రైతాంగానికి గుర్తింపు సర్టిఫికెట్ అందుతుందని తద్వారా ఆక్వా ఉత్పత్తులకు డిమాండ్ పెరగడమే కాక, అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. హేచరీస్ వద్ద నుండి, మేత కొనుగోలు, సాగు ప్రక్రియలో ప్రతి అంశాన్ని నిపుణులు పర్యవేక్షిస్తారన్నారు. ఈ ప్రాజెక్ట్ లో భాగస్వామ్యమైన వారికి వచ్చే యూనిట్ ఐ.డిల ద్వారా రైతులకు అనేక రాయితీలలో వెసులుబాటు, సులభంగా రుణాలు పొందవచ్చన్నారు. రైతన్నలు ఈ అవకాశాన్ని సద్వినియోగం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా అనేక ప్రాజెక్టులు కూడా మండలానికి వస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యాడ్ చైర్మన్ చాట్రాగడ్డ రవి, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, ఎంపిడిఓ మల్లీశ్వరి, మత్స్య శాఖ ఏడి ప్రసాద్, ఎఫ్డిఓ జయమ్మ, ఆర్ఐ ప్రసాద్, సీఐ సోమేశ్వరరావు, నీటి సంఘాల అధ్యక్షులు యార్లగడ్డ రవి, నంబూరి రాకేష్, టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి, అందుగుల యేసు పాదం, నందివాడ గ్రామ టిడిపి నాయకులు చిదరబోయిన సీతయ్య, కోనేరు చిట్టిబాబు, నెరుసు నాగరాజు, గండి సత్యనారాయణ, వీర్ల లోకేష్, రావూరి ఏడుకొండలు, అందుగుల ఏసుపాదం ధర్మ పౌలు, అరికెపూడి శ్రీనివాస్, తుమ్మలపల్లి నాయకులు సర్పంచ్ సింగరాల రాధాకృష్ణ, యలమంచిలి సతీష్, సాదం సాంబయ్య, ఏరికిపాటి రాతన ప్రసాద్, గుడపాటి పున్నకేశ్వరరావు, గద్దె సురేష్, మద్దా సత్యానందం, తోట రాజ, కుంపటి దివ్య శంకర్, బండి రాజు, గంట చంద్రరావు.. వెన్ననపూడి గ్రామ నాయకులు సూరపునేని సురేష్, రావి సాంబశివరావు, నున్న నాగ మునీంద్రరావు, నున్న నాగ మురళి, భాగం గోవర్ధన్ రావు, నరదల పెద్దోడు, పలువురు అధికారులు, పెద్ద సంఖ్యలో ఆక్వా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన షష్టి మహోత్సవాలు



**గుడివాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** స్థానిక గౌరీ శంకరపురంలో వేంచేసి ఉన్న శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం ఉప ఆలయమైన శ్రీ వల్లి దేవసేన సమేత అనంత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి షష్టి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. షష్టి వేడుకల్లో భాగంగా జరుగుతున్న స్వామి వారి దివ్య శాంతి కళ్యాణ మహోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు భక్తులు పీటలపై కూర్చొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. 26వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు స్వామివారి దివ్య శాంతి కల్యాణ మహోత్సవాలు నిర్వహిస్తామని, 28వ తేదీన స్వామివారి గ్రామోత్సవ ఊరేగింపు నిర్వహిస్తామని దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ నెరుసు సుభాష్ చంద్రబోస్ తెలియచేశారు. కళ్యాణ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కందుల గోపాలరావు, ధర్మకర్తల కమిటీ సభ్యులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు వల్లూరిపల్లి పుట్టినరోజు వేడుకలు



**గుడివాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** వైసీపీ సీనియర్ నాయకులు వల్లూరిపల్లి సుధాకర్ పుట్టినరోజు వేడుకలు వైసీపీ సీనియర్ నాయకులు కొంకితల ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో గుడివాడ శాంతి వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు కేక్ కట్ చేసే వృద్ధులకు భోజన సౌకర్యం కల్పించారు. కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారి ఉన్నతికి కృషి చేసే వల్లూరిపల్లి సుధాకర్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆంజనేయ ప్రసాద్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోట రాజేష్, ధనాల ఫణి, షేక్ బాజీ, హారిక, రమీజా, సురేఖ, తుమ్మలపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయిలో సోషల్ అడిట్‌పై శిక్షణ - ఎంఇఓ బాలాజీ



**గుడివాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** గుడివాడ డివిజన్ స్థాయిలో సోషల్ ఆడిట్ పై సిఆర్ఎంటి లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంఇఓ బాలాజీ తెలిపారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని ఫాదర్ బియాంకి పాఠశాలలో సోషల్ అడిట్‌పై 4 మండలల ఎంఇఓలు గూడపాటి డేవిడ్‌రాజు, సురేష్, గోపాలరావు, బాలాజీల అధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు, పెదపారుపూడి, గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాలకు సంబందించిన సిఆర్ఎంటిలు, ఆర్‌పిలు బాపూజీరావు, శ్యాంప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ జి.జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయండి బాస్



**విస్సన్నపేట,నవంబర్ 25 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వెలుగు పరిధిలో మహిళల వద్ద అక్రమ వసూలు చేస్తున్నారని గతంలో ఫిర్యాదు చేస్తే తనకు తెలియకుండా విచారణ ఫైలు క్లోజ్ చేశారని తిరిగి ఓపెన్ చేసే దిశలో భాగంగా తాను హాజరయ్యాలని ఎన్ సూరిబాబు తెలియజేశారు. గ్రామాల వారీగా గ్రూపులు వారీగా ఎంక్వైరీ చేయాలని కోరినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఎం శోభన్ బాబు ఏపిఎం సురేష్ మహిళా నాయకురాలు నాగమణి పాల్గొన్నారు.

# రైతన్నలకు మేలు చేసేందుకే పంచ సూత్రాల అమలు -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## -నందివాడ మండలంలో 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని రైతన్నలకు మేలు చేసి, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పంచ సూత్రాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రైతన్నల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నందివాడ మండలంలో మంగళవారం నిర్వహించారు. మండలంలోని నందివాడ, తుమ్మలపల్లి, వెన్ననపూడి గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాము.. అన్నదాతకు లాభసాటి వ్యవసాయం కోసం సీఎం ప్రకటించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు "రైతన్న సేవలో - మన మంచి ప్రభుత్వం" ప్రచార పత్రికలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని గాలికొదిలేసి రైతన్నను రోడ్డుపాలు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతుకు చేయాల్సిన మేలు చేయకపోగా, వరుస వైఫల్యాలతో వ్యవసాయం నష్టాల్లో కూరుకుపోయేలా చేసిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పంచసూత్రాల ద్వారా వ్యవసాయాన్ని పునర్నిర్మాణ దిశగా తీసుకెళ్తొందన్నారు. వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసి, రైతుకు స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలు అన్నదాతలు అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యాడ్ చైర్మన్ చాట్రాగడ్డ రవి, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, ఎండిఓ మల్లీశ్వరి, నీటి సంఘాల అధ్యక్షులు యార్లగడ్డ రవి, నంబూరి రాకేష్, టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి, అందుగుల యేసు పాదం, నందివాడ గ్రామ టిడిపి నాయకులు చిదరబోయిన సీతయ్య, కోనేరు చిట్టిబాబు, నెరు-సు నాగరాజు, గండి సత్యనారాయణ, వీర్ల లోకేష్, రావూరి ఏడుకొండలు, అందుగులన ఏసుపాదం, ధర్మం పౌలు, అరికెపూడి శ్రీనివాస్, తుమ్మలపల్లి నాయకులు సర్పంచ్ సింగరాల రాధాకృష్ణ, యలమంచిలి సతీష్, సాదం సాంబయ్య, ఏరికిపాటి రాతన ప్రసాద్, గుడపాటి పున్నకేశ్వరరావు, గద్దె సురేష్, మద్దా సత్యానందం, తోట రాజ, కుంపటి దివ్య శంకర్, బండి రాజు, గంట చంద్రరావు.. వెన్ననపూడి గ్రామ నాయకులు సూరపునేని సురేష్, రావి సాంబశివరావు, నున్న నాగ మునీంద్రరావు, నున్న నాగ మురళి, భాగం గోవర్ధన్ రావు, నరదల పెద్దోడు, వ్యవసాయ శాఖ అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అమరావతికి ధీటుగా విజయవాడ అభివృద్ధి పురోగతి

● రూ.2వేల కోట్ల అంచనాతో తయారవుతున్న డిపిఆర్ ● 2029 నాటికి పూర్తి స్థాయి అభివృద్ధి లక్ష్యం ● ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వెల్లడి ● రూ.93.08 లక్షలతో డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ● ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరు



**విజయవాడ పశ్చిమ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి వేగానికి సరితూగేలా విజయవాడ నగరాన్ని తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నదని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. నగర మౌలిక వసతుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూ.93.08 లక్షల వ్యయంతో తూర్పు నియోజకవర్గం 8వ డివిజన్ పాత ఐదో నెంబర్ మార్గంలో మెట్రోపాలిటన్ హోటల్ వద్ద వెయ్యి మీటర్ల డ్రెయిన్ నిర్మాణ పనులకు మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శంకుస్థాపన చేశారు. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ లకు స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి ఘన స్వాగతం పలికారు. వర్షపు నీటి డ్రైను నిర్మాణ పనులకు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని పూర్తిస్థాయిలో మార్చేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారని, స్టామ్‌వాటర్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా వ్యవస్థలను సమూలంగా మెరుగుపరచాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ లక్ష్యంతో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సుమారు రూ.2,000 కోట్ల డిపీఆర్ సిద్ధమవుతోందని వివరించారు. ఈ ప్రణాళిక అమలు అయితే నగరంలో వర్షం పడినప్పుడు చుక్క నీరు కూడా రోడ్డు మీద నిల్వ ఉండకుండా నగరానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, కొండప్రాంతాల్లో కూడా మంచి నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రత్యేక నిధులతో పెద్దఎత్తున రోడ్లు, డ్రెయిన్ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. . అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ నగర అభివృద్ధిని సమగ్రంగా తీర్చిదిద్దేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో డిపీఆర్ సిద్ధమవుతున్నదని, వచ్చే రెండేళ్లలో మొత్తం రోడ్లను, ప్రధాన డ్రెయిన్ వ్యవస్థలను, స్టామ్‌వాటర్ లైన్లను, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా పునరుద్ధరించే దిశగా చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. విజయవాడ రాజధాని ప్రాంతంగా ప్రకటించబడిన తర్వాత కనకదుర్గమ్మ ఫ్లైఓవర్, బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ వంటి అనేక ప్రాజెక్టులు అమలయ్యాయి. అయితే మధ్యలో వచ్చిన ఐదేళ్ల గ్యాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత వినాశం, ఎంత విధ్వంసం జరిగిందో అందరికీ తెలుసునన్నారు. ఈ ఐదేళ్ల గ్యాప్‌లో నగరం ఎదుర్కొన్న సమస్యలను ఇప్పుడు ప్రణాళికాబద్ధంగా పూడ్చి మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తున్నామని తెలిపారు. 2029 నాటికి విజయవాడను అన్ని విధాలుగా పరిశుభ్రంగా, ఆధునికంగా, దేశంలో ఆదర్శ నగరంగా మార్చాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో అడుగులు వేస్తున్నామని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి ఎంపీ కేశినేని శివనాథ్, విజయవాడ ఎమ్మెల్యేల సలహాలు సూచనలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ తన డివిజన్ అభివృద్ధి విషయంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్ ,ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రతి నిత్యం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. డివిజన్ అభివృద్ధి పనులకు స్థానికులు, నివాసితులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ ప్రెసిడెంట్ కొత్తపల్లి రమేష్, క్లస్టర్ ఇన్చార్జ్ సొంగా సంజయ్ వర్మ, శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరిపి ఈశ్వర్, డివిజన్ మాజీ ప్రధానకార్యదర్శి మల్లెల రామకృష్ణ, బూత్ కన్వీనర్లు మండవ దుర్గా భవానీ, కర్ర సురేష్ , రమణి, మాజీ డివిజన్ అధ్యక్షుడు మెరకనపల్లి నాగేశ్వరరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు చలసాని రమణ, టిడిపి లీగల్ సెల్ నాయకులు యెర్నేని వేదవ్యాస్ , టి.ఎన్.టి.యు.సి జిల్లా కార్యదర్శి బద్దూరి వీరారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దోమకొండ రవి, టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర నాయకులు రేపాకుల శ్రీనివాస్, సర్కిల్ 3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, డి.ఈ శాంత కుమార్, స్థానికులు అరుణ , సురేంద్ర, నాగేశ్వరరావు, మనోహర్ ప్రసాద్, జగదీష్, శివయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుల ముందుకు కూడా బల నిరూపణకు దిగుతున్న ఆర్థిక ఉగ్రవాది..

● రప్ప రప్ప స్లోగన్ తో పెక్సీలు దేనికి సంకేతం ● న్యాయ వ్యవస్థకే సవాలు విసిరేలా జగన్ వ్యవహరించారు ● జగన్ కోర్టు కు వస్తున్నాడని ● వైసీపీ శ్రేణులు విస్తృత ప్రచారం ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి,నవంబర్ 25 (వార్తాప్రభ) :** భారతదేశ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఒకే న్యాయం ఉంటుందని సంపన్నుడైనా, నిరుపేదైనా చట్టం ముందు అందరూ సమానమేనని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతి లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు, అలాగే లాలూ ప్రసాద్ యాదవ్, జయలలిత, అరవింద్ కేజ్రీవాల్ వంటి ప్రముఖ నాయకులు ఎటువంటి హడావుడి లేకుండా కోర్టులకు హాజరయ్యారని, కానీ ఈనెల 20 తేదీ న హైదరాబాద్ లో సిబిఐ కోర్టులో జగన్ రెడ్డి చట్టాలకు అతీతుడిలా వ్యవహరించాడని. 11 సీబిఐ ఛార్జిషీట్లు, 9 ఈడీ ఛార్జిషీట్లలో తీవ్రమైన ఆర్థిక నేరంలో ఎ1గా ఉండి, రూ.43 వేల కోట్లకు పైగా అవినీతి నిర్ధారించబడి 6 సంవత్సరాల తర్వాత కోర్టుకి హాజరవుతూ జగన్ రెడ్డి వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఆయన మండిపడ్డారు. బేగంపేట విమానాశ్రయం నుంచి నాంపల్లి కోర్టు వరకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం, రప్పా.. రప్పా స్లోగన్స్ తో ఫ్లెక్సీలు కట్టడం దేనికి సంకేతం? క్రిమినల్ కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తులు ఎవరైనా హోదాలతో సంబంధం లేకుండా న్యాయస్థానాల డైరెక్షన్ ప్రకారం విచారణకు హాజరవ్వాలి. కానీ జగన్ రెడ్డి అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరాల్లో ప్రధాన నిందితుడిగా ఉండి గత 6 సంవత్సరాలుగా ట్రయల్ కోర్టుకు కూడా హాజరు కాకుండా కేసుల విచారణను ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని. నేడు కోర్టుకు తప్పనిసరిగా హాజరవ్వాలని ఉత్తర్వులు ఇస్తే. పశ్చాత్తాపం లేకుండా న్యాయ వ్యవస్థకే సవాల్ విసిరేలా జగన్ రెడ్డి వ్యవహరించడం సిగ్గు చేటు అని ఆయన విమర్శించారు. గతంలో కోర్టుకు హాజరవ్వమని ఆదేశాలు ఇస్తే తామ విజయవాడ నుంచి హైదరాబాద్ లోని నాంపల్లి కోర్టుకు రావడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని చెప్పిన జగన్ రెడ్డి ఇప్పుడు బెంగళూరు నుంచి ప్రత్యేక చార్టెర్డ్ విమానంలో ఎలా వచ్చారని ఆయన ప్రశ్నించారు. నాంపల్లి సీబిఐ కోర్టుకు జగన్ రెడ్డి వస్తున్నాడు. బల ప్రదర్శన చేయాలంటూ గత రెండు మూడు రోజులుగా సోషల్ మీడియాలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం ఇవ్వటం వెనుక తాడేపల్లి ప్యాలేస్ పెద్దల డైరెక్షన్ ఉందని ఆయన ఆరోపించారు. పరోక్షకంగా చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చి తాను కోర్టుకు వస్తే శాంతి భద్రతలు ఈ విధంగా ఉంటాయని హెచ్చరించేందుకు చేసిన బలప్రదర్శన ఇదని ఆయన విమర్శించారు. 2004 - 2009 మధ్య తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని క్విడ్ ప్రోకో 1 లో లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు. 2019 2024 మధ్య 3 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. జగన్ అవినీతి సామ్రాజ్యం గురించి వాస్తవాలు బయటకు రాకూడదన్న ఉద్దేశంతో కేసుల విచారణను జాప్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాడేపల్లిలో జగన్ రెడ్డి ఉంటున్న ఇంటిదగ్గర నుంచి లోటస్ పాండ్ బెంగళూరులోని ఎలహంక ప్యాలెస్,సాక్షి టీవీ , సాక్షి పేపరు, భారతీయ సిమెంట్, సరస్వతి పవర్, అన్నీ క్విడ్ ప్రోకోలో భాగంగా వచ్చినవేనని ఆయన ఆరోపించారు. జగన్ సొంతంగా సంపాదించి పెట్టిన కంపెనీ కానీ, కొన్న ఆస్తి కానీ ఒక్కటైనా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. జగన్ కంపెనీలలో పెట్టిన పెట్టుబడులన్నీ మోసపూరితమే పారిశ్రామిక వేత్తలను బెదిరించి పెట్టుబడులు పెట్టించుకున్న జగన్ రెడ్డి ఇప్పుడు కూడా అదే బెదిరింపు ధోరణితో అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. కేసుల విచారణ ముందుకు సాగకూడదనే ఉద్దేశంతో వాయిదా పిటిషన్లు క్లాస్ పిటిషన్లు వేస్తూ జాప్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. న్యాయ వ్యవస్థ పట్ల జగన్ వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపనయమని 2019, 2024 మధ్య న్యాయస్థానాలపై జడ్జీలను దూషించటము బెదిరిస్తూ అసభ్య పదజాలంతో పోస్టింగులు పెట్టించారని ఆయన విమర్శించారు. ఇప్పుడు న్యాయవాదులను కోర్టులను సవాల్ చేసేలా భారీ ర్యాలీలతో జగన్ హాజరవడం జరుగుతుందని పాతర్ల రమేష్ విమర్శించారు.


**మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)**
(JUNIOR DIVISION) AT NANDIGAMA
O. S. No : 178/25

Between:
Nelluri Sambaiah --------------Plaintiff
And
Mahankali Kantha Rao --------------Defendant

**Defendant Address :-**
Mahankali Kantha Rao, S/o Panduranga Rao, Hindu, Aged about 55 years, Business, resident of Nandigama Nagar Panchayat, Nandigama Town & Mandal, NTR District.

పై నెంబర్ దావా వాది, ప్రతివాది మీద రికవరి ఆఫ్ మని సూట్ అను దావాను పైన తెలుపబడిన కోర్టులో దాఖలు చేసినారు. సదరు దావాలో వాది, ప్రతివాదికి దావా సమన్ల నిమిత్తము ఎన్నిమార్లు బేటాలు కట్టినను, సదరు దావా సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ప్రత్యామ్నాయ అమలు నిమిత్తము వాది శ్రీ కోర్టు వారి నుండి పత్రిక ప్రకటన కొరకు ఆర్డర్ పొందిఉన్నారు. ది.5-12-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై తెలుపబడిన కోర్టులో మీరు కాని, మీ తరపున న్యాయవాది ద్వారా గానీన హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలనియు, లేని యెడల శ్రీ కోర్టు వారి మీకు పరోక్షముగా తీర్మానించదరని యిందుమూలంగా తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**

**వాయిదా తేది :** 5-12-2025
**సమయం ఉదయం :** 10,30ని॥లకు
**కోర్టు :** నందిగామ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు

**ఇట్లు**
**VEDULA SUBRAHMANYAM (AP/2744/2002)**
**ADVOCATE**
**NANDIGAMA-521 185, NTR DIST, 8688327489**
**నందిగామ**
**తేది : 22-11-2025**



**మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)**
(JUNIOR DIVISION) AT NANDIGAMA
IA No : 621/25 in O. S. No : 178/25

Between:
Nelluri Sambaiah --------Petitioner/Plaintiff
And
Mahankali Kantha Rao --------Respondent/Defendant

**Respondent/Defendant Address :-**
Mahankali Kantha Rao, S/o Panduranga Rao, Hindu, Aged about 55 years, Business, resident of Nandigama Nagar Panchayat, Nandigama Town & Mandal, NTR District.

పై నెంబర్ దావా Petitioner/వాది, Respondent/ప్రతివాది మీద రికవరి ఆఫ్ మని సూట్ అను దావాను పైన తెలుపబడిన కోర్టులో దాఖలు చేసినారు. సదరు దావాలో Petitioner/వాది, Respondent/ప్రతివాదికి నోటీసుల నిమిత్తము ఎన్నిమార్లు బేటాలు కట్టినను, సదరు నోటీసులు తీసుకోకుండా కాలయపన చేయుచున్నందున ప్రత్యామ్నాయ అమలు నిమిత్తము Petitioner/వాది శ్రీ కోర్టు వారి నుండి పత్రిక ప్రకటన కొరకు ఆర్డర్ పొందిఉన్నారు. ది.5-12-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై తెలుపబడిన కోర్టులో మీరు కాని, మీ తరపున న్యాయవాది ద్వారా గానీన హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలనియు, లేని యెడల శ్రీ కోర్టు వారి మీకు పరోక్షముగా తీర్మానించదరని యిందుమూలంగా తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**

వాయిదా తేది : 5-12-2025
సమయం ఉదయం : 10,30ని॥లకు
**కోర్టు :** నందిగామ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు

**ఇట్లు**
**VEDULA SUBRAHMANYAM (AP/2744/2002)**
**ADVOCATE**
**NANDIGAMA-521 185, NTR DIST, 8688327489**
**నందిగామ**
**తేది : 22-11-2025**


# సాధ్యమైనంత త్వరగా అమరావతిలో జర్నలిస్ట్ హౌసింగ్ ప్రాజెక్ట్ అమలు: మంత్రి పార్థసారధి హామీ



**అమరావతి,నవంబర్ 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర రాజధాని అమరావతిలో జర్నలిస్ట్ హౌసింగ్ ప్రాజెక్ట్ అమలు చేసే విషయంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అమరావతి జర్నలిస్టు హౌసింగ్ ప్రాజెక్ట్ పై రాష్ట్ర సమాచార మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి కె పార?సారధి సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై మంత్రి పార్థసారథి గారిని అమరావతి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు మరియు పలవురు సీనియర్ జర్నలిస్టులు ఇక్కడి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మంగళవారంనాడు కలిశారు.జర్నలిస్టుల కోసం సిఆర్డీఏ ఆధ్వర్యంలో బహుళ అంతస్థుల గృహ సముదాయాన్ని నాలుగు కేటగిరీలలో నిర్మించే నిమిత్తం 30 ఎకరాల భూమిని మందడం, తుళ్లూరు పరిధిలో అమరావతి హౌసింగ్ సొసైటీకి 2019లో కేటాయించటం జరిగిందని వారు వివరించారు. దానిని తిరిగి ప్రభుత్వానికి అప్పగిస్తూ సిఆర్డీఏ సంస్థనే డెవలపర్ గా దాని ఆధ్వర్యంలోనే ప్రాజెక్ట్ నిర్మించాలని సొసైటీ గతంలో ప్రభుత్వాన్ని కోరింది. ఇందు నిమిత్తమే సొసైటీకి కేటాయించిన భూమిని తిరిగి ప్రభుత్వానికి ఇవ్వటం జరిగింది. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అంగీకరించిన నేపథ్యంలో ప్రభుత్వం జీవో నెంబర్ 107 ఇస్తూ హ్యాపీనెస్ట్ మోడల్ లో నిర్మిస్తామని పేర్కొంది. ఇప్పుడు ఆ ఉత్తర్వులు అమలు జరిగేలా చూడాలని కోరుతూ పార్థసారధి గారిని అమరావతి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో పాటు సీనియర్ జర్నలిస్టులు కోరడం జరిగింది. అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను మరియు హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తిని మంత్రి నారాయణ గారు మరియు సిఆర్డీఏ కమిషనర్ దష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. దీనిని సాధ్యమైనంత త్వరగా అమలు జరిగేలా అవసరమైన వారితో సంప్రదింపులు జరుపుతామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా మంత్రి సారధి గారు వెంటనే సమాచార శాఖ డైరక్టర్ శ్రీ విశ్వనాథ్ గారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సమాచార శాఖ డైరక్టర్ కూడ ఈ విషయంపై సత్వరమే సంప్రదింపులు జరుపుతామని ఆయనను కలిసిన జర్నలిస్టు సంఘ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. మంత్రి గారిని కలిసిన వారిలో అమరావతి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి పాటిబండ్ల నాగశ్రీనినాసరావు, సొసైటీ డైరెక్టర్లు చావా రవి, టివి 9 ఈశ్వర్ , మహాటివి శ్రీనివాస్ మరియు సీనియర్ జర్నలిస్టులు ఆంధ్రప్రభ అడిషనల్ బ్యూరోఛీఫ్ గోపీ, ఆంధ్రజ్యోతి సత్యనారాయణ, హిందూ డిప్యూటీ ఎడిటర్ శ్రీనాథ్, ఎస్ మల్లిఖార్జున్ , భి నాగేశ్వరరావు ఉన్నారు.

# సమష్టి కృషితోనే సమగ్రాభివృద్ధి సాధ్యం..

● జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం.. ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, నవంబర్ 25 (వార్తాప్రభ) :** సమష్టి కృషితోనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా అభివృద్ధిలో ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువలేనిదని ప్రజలకు పారదర్శకమైన సేవలందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణ రెడ్డి, సహాధ్యక్షులు వేమూరి ప్రసాద్, కార్యదర్శి డి.రమేష్, నగర అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ విడిది కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావడంలో ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో సుస్థిరాభివృద్ధి సాంధించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. జిల్లాలో వ్యవసాయ పారిశ్రామిక పర్యాటక సేవారంగాల్లో వార్షికవృద్ధి లక్ష్య సాధనకు సమష్టి కృషి అవసరమన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించేందుకు మరింత కృషిచేయాలన్నారు. సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడంలో ఉద్యోగుల భాగస్వామ్యం కీలకమన్నారు. జిల్లాలో ఏడాదిగా సాధించిన విజయాలు అధికారులు, ఉద్యోగుల సమన్వయంతో సాధ్యపడిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉద్యోగులకు ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటిని త్వరితగిన పరిష్కరి ంచడంలో ఎప్పుడూ ముందుంటానని భరోసా కల్పించారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డిఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తూ ప్రజల కలెక్టర్‌గా పేరు తెచ్చుకోవడం ఉద్యోగులకు గర్వకారణం అన్నారు. ఏ పి ఎన్జిజిఒ రాష్ట అధ్యక్షులు విద్యాసాగర్ నేతృత్వం లో ఉద్యోగులు పారదర్శకత, నిబద్ధతతో సేవలందిస్తూ జిల్లా యంత్రాంగం అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించేందుకు ఉద్యోగులూ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటారన్నారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వి. ప్రసాద్, పి.రమేష్, బి.సతీష్ కుమార్, ఎం.రాజుబాబు, డి.విశ్వనాథ్, బీవీ రమణ, రామకృష్ణ, మహిళా ప్రతినిధి కె.శివలీల, నగర కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, ఎస్ కె నజీరుద్దీన్, వి.రాజశేఖర్, దిలీప్ కుమార్, కె.మధుసూదనరావు, శ్రీనివాసరావు, విజయశ్రీ, సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుకుందాం

-కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ప్రభుత్వ పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ...





**శేరిలింగంపల్లి,నవంబర్ 25 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి లో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన కొండాపూర్ అబ్కారీ (ఎక్సైజ్ మరియు ప్రోహిబిషన్) పోలీస్ స్టేషన్ ను తెలంగాణ ప్రభుత్వ పీఏసీ చైర్మన్,స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సోమవారం సాయంత్రం ప్రారంభించారు.ఎక్సైజ్ శాఖను మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం 14 కొత్త పోలీస్ స్టేషన్లను మంజూరు చేసిందని తెలిపారు.వీటిలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 9 పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మల్కాజ్గిరి సర్కిల్ కాప్రా,ఘట్కేసర్,అల్వాల్, ఉప్పల్ (నాచారం),మేడ్చల్ సర్కిల్ పరిధిలో కొంపల్లి (కుత్బుల్లాపూర్),కూకట్ పల్లి (బాలనగర్),అలాగే సరూర్నగర్ సర్కిల్ లో మీర్పేట్,పెద్ద అంబర్పేట్,అలాగే శంషాబాద్ సర్కిల్ లో గండిపేట్,కొండాపూర్ లలో కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు.గంజాయి,డ్రగ్స్ రహిత తెలంగాణను సాధించుకుందామని,వీటి నియంత్రించేందుకు వీటి ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ వ్యవస్థ మరింత బలోపేతం ఎంతో అవసరం అన్నారు.మద్యం అక్రమ రవాణా,కల్తీ నివారించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. గంజాయి డ్రగ్స్ తదితర వాటి నివారణ కోసం సాయి శక్తుల కృషి శంకు ఎక్సైజ్ శాఖ నిరంతరం కృషి చేయాలి.కొత్తగా మంజూరైన ఆఖరి స్టేషన్ల భవనాల కోసం స్థలాలు,భవన నిర్మాణం కోసం నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్ రెడ్డి ని సంప్రదించి మంజూరు చేయిస్తామన్నారు.విద్యార్థులు యువత మత్తు పదార్థాలు డ్రగ్స్ కు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిపి ఈవో శంషాబాద్ శ్రీనివాస్ రెడ్డి,ఏపీఈ ఎస్ శేర్లింగంపల్లి ఎస్ హెచ్ ఓ సురేష్ గౌడ్,ఎస్సైలు కిరణ్ కుమార్,మోహన్ తో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేన్సర్ రోగికి 5,000 ఆర్థిక సహాయం అందించిన బిషప్ జోసఫ్ రాబర్ట్



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 25 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలోని ఆదినారాయణ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబాన్ని ఆదుకొన్న పెనూయేలు మినిస్ట్రీ కి చెందిన బిషప్ పరమత జోసఫ్ రాబర్ట్, పెరికీడు గ్రామానికి చెందిన అబ్బూరి రెడియ్య 16 ఏళ్ళ కుమార్తె అబ్బూరి కృపావరం గొంతు కేన్సర్ తో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న బిషప్ జోసఫ్ రాబర్ట్ వైద్య పరీక్షల నిమిత్తం మంగళవారం 5,000, వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి సహాయం అందించిన బిషప్ రాబర్ట్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నక్కా బాబు తదితరులు పాల్గొన్నారు.


## పేరు సవరణ

ఆధార్ కార్డు నందు పేరు కట్టేపోగు జెస్సిక అని తప్పు గా నమోదైనది. స్కూల్ రికార్డులలో కట్టేపోగు రితిక అని నమోదయింది. కావున స్కూలు రికార్డు ప్రకారం ఆధార్ కార్డు లో Rithika రితిక గా సవరణ చేయుటకు పత్రిక ప్రకటన

**తల్లిదండ్రులు**
**కట్టేపోగు రామారావు, కట్టేపోగు మేరీ కుమారి**
**ఇబ్రహీంపట్నం,ఎన్టీఆర్ జిల్లా. ౦91 79978 76257**


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188